# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 11, జనవరి, 2023 | 16 పేజీలు




## అందత్వ నివారణ అందరి బాధ్యత




మాట్లాడుతున్న కలెక్టర్ 16లో..

# ఎవరీ హుస్సేన్?

### ఘోరీ వారసుడంటూ
### బ్రోకర్ల చేతివాటం
### పట్టాల పేరుతో రైతులపై జులూం



రేగొండ, జనవరి 10, ప్రభాతవార్త

గోరికొత్తపల్లి కేంద్రంగా చేసుకొని గత 100సంవత్సరాల క్రితం మహమ్మద్ ఇమామ్(ఘోరి) వారి కుమారుడు అజాం ఘోరీ, కుమారుడు సులేమాన్ ఘోరీ చెల్లెలైన తున్నిసాబేగం ఉండేవారు. వారు గత 65సంవత్సరాల క్రితం మృతి చెందారు. కాగా కుర్రం హుస్సేన్ అనే అతనికి ఇక్కడి భూములపై ఎలాంటి వారసత్వం లేనప్పటికీ అతని పేరుతో కొందరు బ్రోకర్లు చేస్తున్న హడావుడి రైతుల పాలిట శాపంగా మారింది. గోరికొత్తపల్లి గ్రామంలో దొరల పేరుమీద ఉన్నటువంటి వేలాది ఎకరాల భూముల విషయంలో అనుభవ రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ఎకరానికి డబ్బులు చెల్లిస్తేనే పట్టాలు చేపిస్తామని రైతులను డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయంలో రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ కుర్రం హుస్సేన్‌ను ఉసిగొలుపుతున్నారని రైతులు వాపోతున్నారు.

వివరాలు 2లో..

### అదనపు భవనాలు...
# అడ్డగోలు పనులు!

- కోట్ల నిధులు వెచ్చించినా .. లక్ష్యం నెరవేరని వైనం
- కాలయాపనలో కస్తూర్బా విద్యార్థుల కోసం అదనపు భవనం
- ఈ పనులను అధికారులు ఏనాడు పరిశీలించలేదనే ఆరోపణలు
- నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని విమర్శలు
- ఇక భోజన శాల భవనం పనులైతే బేస్‌మెంట్‌లోనే ..
- విద్యార్థులు సేద తీర్చుకునేదెప్పుడు
- డైనింగ్ హాల్‌లలో వంట చేసేదెప్పుడో ..?



తాడ్వాయి, ప్రభాతవార్త :

కస్తూర్బా హై స్కూల్‌లో చదువుకునే బాలికలకు అదనపు భవన నిర్మాణం పనులు రెండేళ్ళ కాలంగా చేస్తూనే ఉన్నారు. ఇదికాక మరొక భవనం రైతు కమిటీ వెనుక వైపున రూ.1.1కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ భవనంలో భోజనాలను వండుతారని స్వయాన జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య మహాజాతర అనంతరం తెలిపారు. కానీ ఈ భవనం పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. జాతరకు వచ్చిన అధికారులకు భోజనాలు కావాల్సి వస్తున్నాయని మండలం పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలకు భోజనాలు కావాల్సి ఉంటే ఈ భవనంలో వంటలు చేసి సరఫరా చేసేందుకు దోహదపడుతుందని అన్నారు.

# పి.ఎ.సి.ఎస్ చైర్మన్ రౌడీయిజం



హసన్‌పర్తి, ప్రబాతవార్త ,జనవరి 10: మైనింగ్ పేరుతో ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండి కొడుతున్న పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పై ఓ బాదితుడు స్థానికి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ప్రభుత్వ స్థలంతో పాటు తన ప్రైవేట్ భూమిలో అక్రమంగా చొరబడి మొరం తోడుతున్నాడని అడ్డుకోబోతే తన అనుచరులు కొందరు రైడీ మూకలతో దాడి చేయించాడని చింతగట్టు గ్రామానికి చెందిన

9లో..

### ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చైర్మన్
### ప్రశ్నించిన వారిపై రౌడీమూకలతో దాడి
### స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చైసిన బాధితుడు

### ఉత్పత్తి పెంచడానికి
# సమిష్టి కృషి అవసరం



16లో..

### కేటికే ఓసీపీ 02 పరిశీలించిన సింగరేణి డైరెక్టర్

భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి సామర్థ్యంను పెంచటానికి సమిష్టి కృషి అవసరమని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్, అండ్ పా) ఎస్ చంద్రశేఖర్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గనిని సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు.

### తిరుమలగిరిని గోరికొత్తపల్లి మండలంలో
# విలీనం చేయాలి



16లో..

- తిరుమలగిరి రెవెన్యూ, అటవీ శాఖ భూములు విస్తరించి ఉన్నాయి
- రెండు ఎండోమెంట్‌లు రేగొండ మండలంలో ఉండడం సమంజసం కాదు
- బుగులోని జాతరకు గ్రామాల రహదార్లే కీలకం
- ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ పునరాలోచించి తిరుమలగిరిని విలీనం చేయాలి

రేగొండ, జనవరి 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ అతిపెద్ద మండలం కావున పరిపాలన సౌలభ్యం కొరకు రేగొండ మండలాన్ని విభజించి గోరికొత్తపల్లి మండలం ఏర్పాటు చేయడం జరిగింది కానీ తిరుమలగిరి గ్రామం గెజిట్ నోటిఫికేషన్‌లో లేకపోవడం బాధకరమని

# ఎవరీ హూస్సేన్?

(మొదటి పేజీ తరువాయి..)

అప్పటి ఆకునూరి మురళి కలెక్టర్ 2014లో గోరికొత్తపల్లి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులందరినీ ఏకతాటిగా చేసి ఒక ఎకరానికి రూ.2వేలు చెల్లిస్తే మిగిలిన 25లక్షల రూపాయలు తన సొంత నిధుల నుండి ఈసమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని రైతులు తెలిపారు. ఈవిషయంపై తెలంగాణ పట్టా పాస్ పుస్తకాలు వచ్చే క్రమంలో(2016) ఫారం 10ప్రకారం ప్రతి ఎకరాకు 2వేల చొప్పున సుమారు 53లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్లు రైతులు తెలిపారు. ఇప్పుడు కొంతమంది మధ్య దళారులు అవతారం ఎత్తి ఒక ఎకరాకు లక్ష ఇరవై వేల చొప్పున చెల్లిస్తే(దొర) సులేమాన్ గోరీ పేరు మీద ఉన్న భూమిని రైతుల పేరు మీదకి పట్టా చేపిస్తామని చెప్పి రైతులను మభ్యపెడుతున్నట్లు తెలిపారు.

**-అసలు కుర్రం హూస్సేన్-అత్తర్ బేగం దంపతులు(దొర) ఎవరూ..?**

గోరికొత్తపెల్లిని పరిపాలించినటువంటి మహమ్మద్ ఇమామ్(ఘోరీ) వారి కుమారుడు అజాంఘోరీ, కుమారుడు సులేమాన్ ఘోరీ ఇక్కడ పరిపాలించేను ఇక్కడి భూములకు ఇక్కడి వారసత్వానికి సంబంధించిన భూములకు కుర్రం హూస్సేన్-అత్తర్బేగంకు సంబంధం ఏంటని ప్రశ్నార్థకంగా మారిందని, ఇక్కడి గ్రామ ప్రజలు, రైతులు వాపోతున్నారు. ఇక్కడి దొరల పేరు మీద ఉన్నటువంటి భూములలో కుర్రం హూస్సేన్-అత్తర్ బేగంకు ఎలాంటి సంబంధం లేదని ఇక్కడి భూములను రైతులకు పట్టా చేస్తున్న విషయం రైతును మభ్య పెడుతున్నట్లు ఈవిషయంపై మధ్య దళారులు అవతారం ఎత్తడమే కాకుండా రైతులను డిమాండ్ చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ఫారమ్ 10ప్రకారం వసూలు చేసిన డబ్బులు ఎక్కడున్నట్లో...?**

2016సంవత్సరంలో తెలంగాణ పట్టా పుస్తకాలు పంపిణీ చేస్తున్న క్రమంలో రైతులకు భూసమస్యల పైన గ్రామ రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి సులేమాన్ గోరికి సంబంధించినటువంటి గ్రామాలలో ఫారం 10ప్రకారం ఎకరానికి రూ.2వేలు వసూలు చేసినట్లు గ్రామ రైతులు తెలిపారు. ఈవసూలు చెల్లించినటువంటి డబ్బులు సుమారు 53లక్షల రూపాయలు పైబడి ఉన్నట్లు రైతులు వివరించారు. వసూలు చేసిన డబ్బులు ఎక్కడ ఉన్నాయో..?తెలియట్లేదని రైతులు 'ప్రభాతవార్త'కు వివరించారు.

## ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం పాలకమండలి

**ఐనవోలు,జనవరి10,ప్రభాతవార్త**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం 14మంది పాలకమండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయశాఖ అధికారులు మంగళవారం జీవో నెంబర్ 11 ఒక సంవత్సరాల కాలపరిమితితో ఉత్తర్వులు జారీ చేశారు.పాలకమండలి సభ్యులుగా మజ్జిగ జైపాల్, మందపురి రాజబాబు, పొన్న వీరస్వామి, బండి సాయిలు, రామిండ్ల స్వప్న, మేడిసెట్టి లక్ష్మణ్, అంబర్ల సాయిలు, గోక రాజు, బొల్లెపల్లి వెంకటేశ్వర్లు, పాక ఉపేందర్, మందాల సత్తయ్య, చెవ్వ రాజు, మందాల స్వామిరెడ్డి, దుప్పెల్లి శారదలు నియమితులయ్యారు. కాగా ప్రమాణ స్వీకారం అనంతరం కమిటీ చైర్మన్ను ఎన్నుకొనున్నారు.

## అదనపు భవనాలు... అడ్డగోలు పనులు !!

(మొదటి పేజీ తరువాయి..)

కస్తూర్బా హై స్కూల్ బాలికలకు హాస్టల్ నిర్వహణ, విద్యాభోధన ఒకే భవనంలోనే సాగుతుంది. విద్యార్ధినిలు అవస్థలు పడుతున్నారు. అదనపు భవనాన్ని నిర్మిస్తే సౌకర్యంగా ఉంటుందని పనులు చేపట్టారు. కానీ భోజనాలు తయారు చేసేందు కోసం నిర్మిస్తున్న డైనింగ్ హాల్ ఇంకా పిల్లర్ల వద్దనే పనులు నిలిచిపోయాయి. పనుల అసంపూర్తిగానే నిలిచాయి. రెండు భవనాల పనులు మాత్రం కాలయాపనలో సాగుతున్నాయి. ప్రభుత్వం కోట్లాదిరూపాయలను వెచ్చించినప్పటికి భవనాల పనులు అధికారులు ఏనాడు పరిశీలించిన దాఖలాలు లేకపోలేదు. ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్లు పనులను ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. ఈ క్రమంలో భవనాల పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికి ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేరడం లేదంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ రెండు భవనాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటే తప్ప పూర్తయ్యే విధంగా లేదంటున్నారు.

## తిరుమలగిరిని గోరికొత్తపల్లి మండలంలో
# విలీనం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి గ్రామంలో రెవెన్యూ భూములు భౌగోళికంగా జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి సుల్తాన్పూర్ వరకు కోనరావుపేట వరకు అడవులు విస్తరించి పాండవుల గుట్ట, బుగులోని జాతర ఉందని ఈగ్రామాల రైతులకు వ్యవసాయ భూములు ఉండడం వలన రెండు మండలాలకు వెళ్లే దుస్థితి నెలకొందని, భూములు రేగొండ మండలంలో జనాభా పరంగా మరో మండలం గోరికొత్తపల్లిలో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురౌతారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పూర్వపరాలు పరిశీలిస్తే ఒకప్పటి శాయంపేట నియోజకవర్గంలో ఉన్న తిరుమలగిరి, జగ్గయ్యపేట, సుల్తాన్పూర్, జంషీద్ బేగ్పేట, గోరికొత్తపల్లి, కోనరావుపేట, చిన్నకోడెపాక, చెన్నాపురం, దమ్మన్నపేట గ్రామాలు ఉండేవి. తిరుమలగిరి గ్రామం గోరికొత్తపల్లి మండలంలో విలీనం వల్ల ముందుగా పాండవుల గుట్ట, బుగులోని జాతర పార్యటకంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని. ఈగ్రామాల రహదారుల ద్వారానే బుగులోని జాతరకు వెళ్తారు. తిరుమలగిరి గ్రామం కంటే చుట్టూ ఉన్న గ్రామాలకు బుగులోని జాతర చాలా దగ్గరగా ఉంటుంది. రేగొండ మండలంలో ఉంచితే తీవ్రంగా నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. కోటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం రేగొండ మండలం ఉంటుంది. తిరుమలగిరి గ్రామం జగ్గయ్యపేట నుండి గోరికొత్తపల్లికి కేవలం ఏడు కిలోమీటర్ల దూరమే ఉంటుంది. ములుగు జిల్లాలోని పలు గ్రామాలు నర్సాపురం, పాపాయ్యపల్లి, సింగరగుంటపల్లి, ఇంచెర్వుపల్లి, రాజేశ్వరరావుపల్లి, కేశవాపురం, చాతరాజుపల్లి, జవహర్నగర్, లింగాపురం గ్రామాల ప్రజలు వారి మండలం వెంకటాపూర్కి వెళ్లాలంటే ములుగు మండలం ద్వారా 25కి.మీ హన్మకొండ జిల్లా కొప్పుల, గంగిరేనిగూడెం, వసంతపురం గ్రామాల ప్రజలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికోత్తపల్లి, రేగొండ, చిన్నకోడేపాక ద్వారా హన్మకొండ జిల్లా పరకాల మండలం ద్వారా వాయంపేట మండలానికి ఆగ్రామాల ప్రజలు 35నుండి 40కిలోమీటర్ల దూరం, నడికూడ మండలంలోని పలు గ్రామాల ప్రజలు నార్లపురంచ వరికోల్, చర్లపల్లి, కంటాత్మకుర్, రామకృష్ణపురం గ్రామాల ప్రజలు పరకాల మండలం ద్వారా నడికూడ మండలానికి 20కి.మీ దూరం ప్రయాణిస్తారు. తిరుమలగిరి గ్రామం వయా జగ్గయ్యపేట ద్వారా గోరికొత్తపల్లి మండలానికి కేవలం ఏడు కి.మీ దూరం మాత్రమే ఉంటుందని తిరుమలగిరి గ్రామాన్ని రేగొండ మండలంలో కొనసాగించడం వలన ఈగ్రామాల ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తిరుమలగిరి గ్రామ ప్రజలు ఈగ్రామాల ప్రజలకు సహకరించి గోరికొత్తపల్లి మండలంలో విలీనం చేసేలా పెద్దమనసు చేసుకొని నూతన మండలం గోరికొత్తపల్లిలో విలీనం కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేవ్ మిశ్రా పునరాలోచించి తిరుమలగిరి గ్రామాన్ని ఆవరించి ఉన్న గ్రామ ప్రజలు గోరికొత్తపల్లి మండలంలో విలీనం చేయాలని కోరుతున్నారు.

**-ఎండోమెంట్ ఒకే మండలానికి రెండు ఉండడం సమంజసం కాదు..**

**-కాడపాక రాజేందర్ : ఉమ్మడి వరంగల్ జిల్లా బిఎస్పి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు**



రేగొండ మండలంలో ఎండోమెంట్లు రెండు ఉండడం సమంజసం కాదని ఉమ్మడి వరంగల్ జిల్లా బిఎస్పి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గోరికొత్తపల్లి మండలం నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి మండలంలో ఎండోమెంటును వర్తింపజేసే విధంగా బుగులోని వెంకటేశ్వర స్వామి గోరికొత్తపల్లి మండలంలో కలపాలని వ్యక్తం చేస్తున్నారు.

**-రెవెన్యూ భూములు తిరుమలగిరిలో ఎక్కువగానే ఉన్నాయి**

**-రొడ్డ రాంబాబు : కోనరావుపేట**



తిరుమలగిరి గ్రామంలోని రెవెన్యూ భూములైన వెంకటేశ్వర్లపల్లి, జగ్గయ్యపేట, సుల్తాన్పూర్, తిరుమలగిరిలో రెవెన్యూ సంబంధించిన భూములు ఎక్కువగా ఉండడం వలన నూతనంగా ఏర్పాటు చేసే మండలంలో తిరుమలగిరి వల్ల ఆరెవెన్యూ మొత్తం గోరికొత్తపల్లి మండలకేంద్రంగా ఉండడం సభ్యమేమని తెలిపారు.

## సిఐటియు అఖిలభారత
# మహాసభలు విజవంతం చేయాలి
### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

**హసన్పర్తి ప్రబాతవార్త జనవరి 10:**

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఈ నెలలో 18నుండి22 వరకు నిర్వహించే సిఐటియు 17వ జాతీయ మహాసబలను జయప్రదం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి సమీపంలో సిఐటియు మహాసబలు జయప్రదం చేయడానికి జెండా ఆవిష్కరించారు. జాతీయ కమిటి ఇచ్చిన పిలుపులో బాగంగా మండల కన్వీనర్ పుల్లా అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంకు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంథర్బంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఉధ్యోగ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. 1970లో ఇవిర్భవించిన సిఐటియు 50వసంతాలు పూర్తి చేసుకుని 17వ మహాసబలను చేసుకుంటుందని అన్నారు. దోపిడీకి గురైన సమాజం మార్పు కోసం ప్రజలను కార్మికులను చేతన్య వంతం చేయడానికి అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలపై చర్చలు జరుగుతాయని, ప్రభుత్వ రంగాలను కారు చౌకగా విక్రయిస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేయాని చూస్తున్నారని అన్నారు. ఈ ఎనిమిది సంవత్సరాలలో ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగులు ఇవ్వడంలో విఫలం అయ్యారని, వెంటనే ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు లేక కార్మిక చట్టాలు అమలు కాక అనేక రకాలుగా కార్మికులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి ప్రజలు మేధావులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, వనజ, శ్రీవాణి, మౌనిక, సమ్మయ్య, కిరణ్, తదితర కార్మికులు పాల్గొన్నారు.



# సీఎం బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు

**ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్**

**ఈ నెల 18న సీఎం చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ ప్రారంభం**



***ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త :***

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపద్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ అంతరాయం కాకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాట్లకు సిద్ధం కావాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం వద్ద నిర్మించిన నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) ప్రారంభోత్సవం అనంతరం జరిగే భారీ బహిరంగ సబకు రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు జాతీయ, రాష్ట్ర వీవీఐపీలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) పోలీస్ కమిషనర్ సందర్శించారు. కలెక్టరేట్ పరిసరాలను పరిశీలించారు. హెలిఫ్యాడ్ స్దాలం, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్గర్ సుభాష్చంద్రబోస్, అడిషనల్ డీసీపీ (ఎఆర్) కుమారస్వామి, ఏసీపీలు భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, వెంకటేష్, రెహమాన్, రవి, మంత్రి పీఏ కిరణ్కుమార్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**రఘునాథపల్లి, జనవరి10 ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధికి ప్రజలు అందరు సహకరించినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని మండలంలోని మాదారం సర్పంచ్ గుడి రాంరెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 18 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై నివేదికను తయారు చేసినట్లు ఆయన వివరించారు. నూతన గ్రామపంచాయతీ నిర్మాణంకోసం ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. 2023-24అంచనా బడ్జెట్ గ్రామ అభివృద్ధికోసం నివేదికలను రూపొందించినట్లు తవెలిపారు. గ్రామ ప్రజలు సకాలంలో నల్ల, ఇంటిపన్నులు చెల్లించాలన్నారు. ఇప్పటికీ గ్రామంలో 80 శాతం వరకు నల్ల, ఇంటి పన్నులను వసూలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు కోట వెన్నెల ఆరూరి నర్సయ్య, ఉమ్మ



గోని శ్రీహరి, కళ్లెపు దుర్గాస్వామి, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కార్యదర్శి నర్మద, వీవోఏ పద్మ, కారోబారన రాజేష్‌తోపాటు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ మేస్త్రీల ర్యాలీ



**పాలకుర్తి, జనవరి10 ప్రభాతవార్త :** టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ లలోపనిచేసే మేస్త్రీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా గృహనిర్మాణం యజమానులు రేట్లు పెంచాలని మంగళవారం మండలకేంద్రంలో బమ్మెరపోతన టైల్స్ మార్బుల్స్, గ్రానైట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.మోతీలాల్, ఎ.ఉపేందర్ మాటాల్డుతూ నిర్మాణరంగంలో రేట్లుపెరిగినందున పాతరేట్లకు కట్టుబడి చేయడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గృహ యజమానులు బిల్డర్స్, మెటీరియల్ కాంట్రాక్టర్లు, షాపు యజమానులు, అందరు కొత్తరేట్లకు దినసరి కూలీకి గిట్టుబాటు అయ్యేవిధంగా సహకరించాలని అన్నారు. ప్రభుత్వం తమకు సహకరించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నార్లపురం యాకయ్య, చొప్పరి మహేష్, నాగరాజు, చంద్రం, శ్రీను, హుస్సేన్, భగత్, ఖాసీం, ముఖేష్, జగన్, రమేష్,వెంకన్న పాల్గొన్నారు.

# ఆలేటి ఎల్లవ్వజాతర పనులు ప్రారంభం

**పాలకుర్తి, జనవరి10 ప్రభాతవార్త :** మండలంలోని బమ్మెర గ్రామశివారులో ఈనెల 15, 16తేదీలలో జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర పనులను ప్రారంభించినట్లు బమ్మెర గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం తెలిపఆరు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతియేటా



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండురోజులు అంగరంగ వైభవంగా జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయం చుట్టూ చదును చేయించి పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# రేషన్ కార్డులబ్దిదారులకు బియ్యం ఇవ్వాలి

**దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త** రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోల్ల సాంబయ్య అన్నారు. మండల కేంద్రం స్థానిక తహసీల్దార్‌కు సంపత్‌కుమార్‌కు మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న వారికి 14 రకాల వస్తువులు ఇవ్వాలన్నారు. నిరుపేదలకు రేషన్ బియ్యం కుదించకుండా ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందేలా చేయాలన్నారు. ఆరు కిలోల బియ్యం నుండి ఐదు కేజీలకు ఇప్పించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నిత్యవసర వస్తువులు అన్ని రకాలుగా నిత్యవసర



స్తువులు అందేవిధంగా చేయాలన్నారు. ఈ వినతిపత్రంలో నాయకులు అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల కృష్ణారెడ్డి, పుచ్చకాయల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త** మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఎద్దు రవీందర్, ఇటీవల ప్రమాధవశాత్తు విద్యుత్ గాతంతో మృతిచెందంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి 5500ల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేయడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి అశోక్, ప్రధాన కార్యదర్శి మామిండ్లపల్లి రాజు, ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, విద్యా కమిటి చైర్మన్ నరేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి రత్నాకర్‌గౌడ్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్, స్థానికులు మేకల సాంబయ్య, పబ్బు రవీందర్, రేణుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజనోత్సవాలకు పిట్టల అనిల్

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి10 ప్రభాతవార్త :** మండలపరిధిలోని శివునిపల్లి గ్రామానికి చెందిన పీజీ విద్యార్థి పిట్టల అనిల్ ముదిరాజ జాతీయ యువజనోత్సవాలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ, ధర్యాట్ పట్టణాలలో ఈనెల 12నుంచి 16వరకు జరుగనున్న 26వ జాతీయ యువజనోత్సవాలకు ఉమ్మడి వరంగల్‌జిల్లానుంచి తనతోపాటు ఇంకా 24మందిని నెహ్రూ యువకేంద్ర అధికారి అన్వేష్ డివాలా ఎంపికచేశారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంప్రదాయాలు, బతుకమ్మ, బోనాలు, తెలంగాణ వంటకాలు యూత్‌మీట్‌లో ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈసందర్భంగా అనిల్‌ను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్,శివునిపల్లి మత్స్యసంఘం చైర్మన్ బూర్ల శంకర్, బీఆర్ఎస్వీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన నాయకులు గోరంట్ల యాదగిరి తదితరులు అభినందించారు.



## కంటివెలుగు నిర్దేశిత లక్ష్యసాధనకు కృషిచేయాలి




**జనగామ రూరల్, జనవరి10 ప్రభాతవార్త :** కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషిచేయాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. జనగామ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కళింగరాజు అధ్యక్షతన ఈనెల 18న ప్రారంభించబోయే కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారికి భరోసా కల్పించడానికి అలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి చేపట్టిన బృహత్తర కార్యక్రమమే కంటి వెలుగు కార్యక్రమం అని, ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్య సాధనకు కృషిచేయాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో హాషీం, ఎంపీవో సంపత్‌కుమార్, మండల వైద్యఅధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ ప్రవీణ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా డబ్బులు అందచేత



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి10 ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామ శ్రీచైతన్య పరపతిసంఘం సభ్యుడు ఆకుల కుమారస్వామి గుండెపోటుతో మృతిచెందాడు. ఈ మేరకు సంఘం నుంచి మృతుడికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.84,660లు మృతుడి కుటుంబానికి సంఘం సభ్యులు మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శాగ కుమారస్వామి, కోశాధికారి పేరాల రాజన్‌బాబు, కార్యదర్శి కీర్తి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి ఎల్లయ్య, కొండపర్తి కనుకటి యాదగిరి, కీర్తిభాస్కర్, భాస్క కట్టమల్లు, శాగరాజమౌళి, పూజారి భిక్షపతి పాల్గొన్నారు.




# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

*పరకాల, జనవరి 10, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ దారులకు ఇవ్వటి వరకు జీతాలు పెన్షన్లు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి విమర్శించారు. సీఎం కేసీఆర్ మాటలలు చూస్తే కోటలు దాటుతాయని, ఇదువు చూస్తే గడప కూడా దాటదన్న చందాన్ని తలపిస్తుందన్నారు. దేశం మొత్తం తన వైపు చూస్తుందని పదే పదే గొంతు చించుకుంటున్న సీఎం కేసీఆర్ ఏమి ఉద్ధరిస్తారో, ఏమి సాధిస్తారో తెలియదు గానీ, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీకు జీతాలు పెన్షన్ దారులకు పెన్షన్ ఖచ్చితంగా ఇచ్చేరని ఇప్పుడు సీఎం కేసీఆర్ చేస్తున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు. జనవరి 10 తేది వచ్చినా నేటికి ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉండి నువ్వు దేశాన్ని ఏం ఉద్ధరిస్తావని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితిపై సీఎం కేసిఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు ఇవ్వాలి ఉందని కానీ వాటిని కూడా పెండింగ్లో పెట్టిన ఘన బహుషా భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం సీఎం కేసిఆర్ ఒక్కరికే దక్కుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదని అసహనం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం సీఎం కేసిఆర్కు ఉందా అని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ పాలనలో మిగులు రాష్ట్రంలో ఉన్న తెలంగాణ నేడు అప్పుల రాష్ట్రంగా మార్చారని రాష్ట్ర వనరులను



కేసిఆర్ కుటుంబం అందించినంత దోచుకున్నారని కేసిఆర్ అవినీతి మోసపూరిత విధానాలు అప్రజాస్వామిక పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని తెలిపారు. తెలంగాణ ప్రజలు బిజెపి పాలను కోరుకుంటున్నారని అది గ్రహించిన కేసిఆర్, టిఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి బిజెపి బీఆర్‌లో ప్రజలలో గందరగోళం సృష్టించి తిరిగి అధికారంలోకి రావాలని వగటి కలలు కంటున్నార్నారన్నారు. ఇప్పటి నుండి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బూత్ కమిటీ సభ్యుల్లో అవగాహన కల్పించామన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బిక్షపతి పిలుపునిచ్చారు.

## నాయి బ్రాహ్మణ బంధు అమలు చేయాలి

*పరకాల, జనవరి 10, (ప్రభాతవార్త)*




నాయాబ్రాహ్మణ బంధు పథకం అమలు చేసి ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తూముల రఘువీర్ కోరారు. మంగళవారం పట్టణంలో నాయిబ్రాహ్మణుల సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ వృత్తిలోకి కార్పొరేట్, ఆన్‌లైన్‌లో సేవల పేరుతో అర్బన్ క్లాప్‌లాంటి పలు సంస్థలు రావడంతో వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. పెట్టుబడి పెట్టి సెలూన్లు ఏర్పాటు చేయలేక, ఇతర వృత్తి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. నాయిబ్రాహ్మణుల పరిస్థితి, వృత్తిని వదులుకోలేక, కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాయిబ్రాహ్మణులకు హెల్త్ కార్డులు, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, డబల్‌బెడ్రూం, మోడ్రన్ సెలూన్ ఇవ్వాలని కోరారు. పరకాల, నడికూడ మండల అధ్యక్ష, కార్యదర్శులు, తూముల బాబు, ఐలిపెల్లి స్వామి, సంపత్, శ్రీనివాస్, చింటు ప్రవీణ్, రాజు, సారయ్య, శ్యామ్, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన బీసీ రాష్ట్ర రైతు విభాగం

**నాయకులు వరికెల కిషన్‌రావు**

*పరకాల, జనవరి 10, (ప్రభాతవార్త)*

తెలంగాణ బీసీ రైతు విభాగం రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో ఏరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరికెల కిషన్‌రావు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకోవడం జరిగిందన్నారు. కానీ ఏ పార్టీ కూడా బీసీలకు రావలసిన రాజకీయ వాటను వారికి కేటాయించ లేదన్నారు. కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే బీసీలకు రావాలసిన రాజకీయ వాటాను ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పార్టీలో లేని విధంగా బహుజన సమాజ్ పార్టీ బీసీలకు 70 స్థానాలను కేటాయించి బీసీలను అసెంబ్లీ పంపడమే లక్ష్యంగా ప్రవీణ్‌కుమార్ నిరంతరం కృషి చేస్తూమన్నారు. ఇకనైనా ఆగ్రవర్ణ రాజకీయ పార్టీలో ఉన్న బీసీలందరు బిఎస్‌పి పార్టీలోకి వచ్చి బహుజన రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బహుజన సమాజ్ పార్టీని పరిచయం చేసిన హన్మకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ప్రతినిధుల కలిసిన పంచాయతీ కార్యదర్శులు

*రాయపర్తి, జనవరి 10, (ప్రభాతవార్త)*

నూతనంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు బత్తుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి భూక్య మహేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడివో జి.కిషన్, నాయక్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, స్థానిక సర్పంచ్ గారె నర్సయ్య, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మండల పార్టీ నాయకులు పతంగి నర్సయ్య, ఫోరమ్ ప్రధాన కార్యదర్శి కుక్కల భాస్కర్, సర్పంచ్‌లు కోదాటి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి**

*పరకాల, జనవరి 10, (ప్రభాతవార్త)*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల స్థాయి హాత్‌సేహాత్ జోడ్ అభియాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ఉద్దేశంను ప్రజలకు వివరించాలన్నారు. రాహుల్ యాత్ర మాదిరిగానే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 26న చేపట్టే పాదయాత్ర ప్రతిష్టాత్మకంగా ఉండాలని, పాదయాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు సైనికులాగా పనిచేసి కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేసి, నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలను అరికట్టడానికి కఠినమైన చట్టం తీసుకొస్తామని తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పిసిసిఎస్ డైరెక్టర్ కొలపాక అర్జున్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అలీనాయకులు, చందుపట్ల రాజిరెడ్డి, రాజేశ్వరరావు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను సన్మానించిన ఐజేయూ నేతలు

*పరకాల, జనవరి 10, (ప్రభాతవార్త)*

పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి రెండవ సారి పంచాయతీరాజ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా మంగళవారం టియూడబ్ల్యూజే(ఐజేయు) పరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పరకాల మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఐజేయూ జిల్లా, డివిజన్ నాయకులు పురుషోత్తం బచ్చు, బాలరాజు, పరకాల డివిజన్ కమిటీ సభ్యులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల పరుశురామ్, దూలం శ్రీను, నారగాని రమేష్, ఆర్ఎస్ రాములు, కార్తీక్, రవికుమార్, అల్లె తిరుపతి, సత్యం, పవన్‌కుమార్, ప్రభాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జడ్పిటిసి బానోతు సింగ్‌లాల్**

*పర్వతగిరి, జనవరి 10, (ప్రభాతవార్త)*

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుండి ప్రారంభం కానుందని వంద రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జడ్పిటిసి బానోతు సింగ్‌లాల్ అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ అధ్యక్షతన అందరు గ్రామ స్థాయి అధికారులతో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని చక్కటి ప్రణాళిక ద్వారా అందరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, ఎంపిపి లునావత్ కమల, జడ్పిటిసి సింగ్‌లాల్, జడ్పి కోఆప్షన్ సర్వర్, వైస్ ఎంపిపి ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్, ఎంపివో పాక శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ఉదయ్, మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఏపీఎం కృష్ణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*రాయపర్తి, జనవరి 10, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం సద్వినియోగం చేసుకోవాలనిపించింది. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా తీస్కొని గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారికి డాక్టర్లకు చూపించి కంటి పరీక్షలు చేపించి వారికి సరైన వసుతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్‌కుమార్‌నాయకుడు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, మండల వైద్యాధికారి భూక్య వెంకటేష్, ఏపీఎం అశోక్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సర్కారు రైతు వ్యతిరేకి

### కేంద్ర నిధులు దారి మళ్లిస్తున్నారు
### తెలంగాణలో వచ్చేది బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారే
### పాత్రికేయుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మ



**ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి :** రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బంది పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం రైతు విరోధి ప్రభుత్వమని కేంద్ర సహాయ మంత్రి ఎల్ వర్మ మంగళవారం పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... లోక్‌సభ ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించి కేంద్ర పథకాలను తమ పథకాలుగా చిత్రీకరించి ప్రజలకు మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన సర్పంచుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలుతుందని ఆయన అన్నారు. గ్రామ పంచాయితీలకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా ఎదురు పెట్టిబడులు పెట్టి పనులు చేయించిన సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య ప్రజా ప్రతినిధులుగా ఉన్న సర్పంచులను అవమానపరిచేదిగా ఉందిన ఆయన అన్నారు. తెలంగాణలో పేదల కోసం రైతుల కోసం నిరుద్యోగ యువత కోసం పని చేసే ప్రభుత్వం రావాలని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు తెలంగాణలో వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మోడీ విధానాల పట్ల కష్టపడి పనిచేసే బీజేపీ నాయకత్వం పట్ల తెలంగాణ ప్రజలు ఆకర్షితులవుతున్నారని బీజేపీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా భారీ చేరికలకు సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. అయితే ఎవ్వరేవరు చేరబోతున్నారనే విషయం స్పష్టంగా చెప్పకుండా సూచనప్రాయంగా ఇకనుంచి బీజేపీ కేంద్ర పార్టీకి కూడా తెలంగాణ పేరు ఎత్తగానే ఖమ్మం జిల్లా కనిపిస్తుందని, అటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ప్రతి పథకం పేదవాడికి నేరుగా చేరేందుకు జన్దన్ యోజన బ్యాంకు ఖాతాల ద్వారా మోడీ బాటలు వేశారని ఆయన అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పార్లమెంటు సాక్షిగా ప్రభుత్వం పేదల కోసం కేటాయిస్తున్న నిధులు వారికి చేరేలోగా రూపాయికి 15పైసలు మాత్రమే చేరుతున్నాయని వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని ప్రధానమంత్రి పేద ప్రజల చేత జన్దన్ యోజన పేరుతో జీరో అకౌంట్లను ప్రారంభింప చేశారని ఆయన అన్నారు. దేశంలో 45కోట్ల ఖాతాలు తెరిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయా ఖాతాల ద్వారా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఉదాహరణకు కిసాన్ సన్మానం యోజన పథకం కింద ప్రతి రైతుకు రూ. 2వేలు చొప్పున ప్రధానమంత్రి ఒక్క బటన్ నొక్కితే అందరి ఖాతాల్లోకి డబ్బులు చేరాయని ఇందులో ఎటువంటి కోత పడలేదని ఆయన అన్నారు. ఇక జాతీయ రహదారుల నిర్మాణం విషయానికి వచ్చినప్పుడు ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు వచ్చాయని ఇదంతా కేంద్ర ప్రభుత్వం చొరవ వల్ల సాధ్యపడిందన్నారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలాకాలం ఉపయోగించుకోలేదని దీనివల్ల రూ. 5లక్షల వరకు ఆరోగ్య భీమాను పేదలు కోల్పోయారని బిఎల్ వర్మ ఆరోపించారు. ప్రధానమంత్రి తన తల్లి మృతి చెందిన రోజు కూడా దహన సంస్కారాలు నిర్వహించి ఆ రోజు కూడా దేశం కోసం పనిచేశారని సెలవు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా అధికారులను జాగృతం చేసి కేంద్ర ప్రభుత్వం పథకాలన్నీ సజావుగా అమలు జరిగేలాగా చర్యలు తీసుకునేటట్లు తాను అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కేంద్ర నిధులతో జరిగిన పనులకు కూడా తామే టెంకాయ కొట్టి ఆ పనులు తాము చేయించినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బీజేపీ వైపు భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, ఖమ్మం గంట్యాల విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు సన్ని ఉదయ ప్రతాప్, ఉమారాణి, గత ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేసిన ఉప్పల శారద, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు భారీ పోలీస్ బందోబస్తు

### ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్
### ఈ నెల 18న సీఎం చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ ప్రారంభం



**ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త :** ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖమ్మం జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపద్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ అంతరాయం కాకుండా భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాట్లకు సిద్ధం కావాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం వద్ద నిర్మించిన నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) ప్రారంభోత్సవం అనంతరం జరిగే భారీ బహిరంగ సబకు రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు జాతీయ, రాష్ట్ర వీవీఐపీలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం నూతన సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని (కలెక్టరేట్) పోలీస్ కమిషనర్ సందర్శించారు. కలెక్టరేట్ పరిసరాలను పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలం, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్‌చంద్రబోస్, అడిషనల్ డీసీపీ (ఎఆర్) కుమారస్వామి, ఏసీపీలు భస్వారెడ్డి, ప్రసన్నకుమార్, వెంకటేష్, రెహమాన్, రవి, మంత్రి పీఏ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు జిల్లా అధికారులు సర్వం సన్నద్ధంగా ఉండాలి

### - టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్



**కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న అన్ని శాఖల జిల్లా అధికారులు సర్వం సన్నద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంగళవారం ఆయన అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ అనంతరం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో ఏర్పాటు చేసిన సభావేదిక నుంచి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నందున స్టేజి, పామియానా, సెట్టింగ్ ఏర్పాట్లపై ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ ద్వారా తిరిగి హైదరాబాద్ వెళ్లనున్నారని అన్నారు. సమీకృత జిల్లా అధికారుల సేముదాయపు కార్యాలయ భవన ప్రాంగణంతో పాటు ప్రకాశం స్టేడియం వరకు ఏర్పాటు చేయనున్న రెండు హెలిప్యాడ్లు ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆర్అండ్‌బీ ఈఈకి సూచించారు. సీఎం పర్యటించనున్న ప్రాంతాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీ రూట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, జనరేటర్‌ను సిద్దంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈ సుధాకర్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - అధికారులతో సమీక్షించిన కలెక్టర్, విప్, ఎమ్మెల్యే

**కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:**



సీఎం కేసీఆర్ పర్యటనకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులతో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహజించారు. సీఎం పర్యటనకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ది చెందుతుందని అన్నారు. సుమారు 32 శాఖల అధికారులు ఒకే కార్యాలయంలో పరిపాలన ప్రారంభించినందున ప్రజలకు సేవలు సులభతరం కానున్నాయన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారాలకు కలెక్టర్ కార్యాలయం వేదికగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన విప్

**కొత్తగూడెం, జనవరి 10 - ప్రభాతవార్త:**



సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న చిన్న చిన్న పనులను పరిశీలించారు. వెంటనే వాటిని పూర్తి చేయాలని, గురువారం సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఎలాంటి అడ్డు లేకుండా చూడాలన్నారు. అనంతరం భద్రత, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వినీత్‌తో మాట్లాడారు.

# మండల కేంద్రంలో ఆధార్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



**నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఆధార్ నమోదు సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు మంగళవారం దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలో సుమారు 40వేల మంది జనాభ కలిగి ఉన్నారని అదేవిధంగా 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయని వీరందరికి ఆధార్‌కార్డు అప్డేట్, చేతి ముద్రల ప్రింట్ సంబందించిన తప్పులను సరి చేయడంతో పాటు నూతనంగా ఆధార్‌కార్డు నమోదు చేసుకునే వారికి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో నర్సంపేట పట్టణానికి వెళ్లి నానా ఇబ్బందులు పడుతూ పనిచేయించుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య నుండి గట్టెక్కేందుకు మండల కేంద్రంలోని ఆధార్ నమోదు సెంటర్‌ను ప్రారంభించి మండల ప్రజలకు సుదూరం వెళ్లకుండా మండల కేంద్రంలోనే పని జరిగేటట్లు చూడాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు. వీరి వెంట ఎంఆర్‌పిఎస్ నాయకులు పరికి రత్నం, ఆకుల మధు, రాజేష్, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి



**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు అబ్బదాసి అశోక్ అన్నారు. ఈ మేరకు స్థానిక పాపయ్యపేట గ్రామంలో ఇం దుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ మహాసభలు బెంగుళూరులో ఈ నెల 18 నుంచి 22 వరకు జరుగుతాయన్నారు. ఇందుకు కార్మికులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. అలాగే కేంద్రం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఎండగట్టాలన్నారు. ప్రభుత్వ విధా నాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12 నుంచి పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర చేపడుతా మన్నారు. ఈ కార్యక్రమంలో కంచె దూడయ్య, గుండె ఐలయ్య, కన్న యాకయ్య, బొక్కల శ్యామ్‌కుమార్, జన్ను శ్రీను, బోడ సంపత్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణం యందు సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు నల్ల మనోహర్‌రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ యందు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, చిలుముల సత్తయ్య, పోలీస్ మల్లయ్య, మోతే జైపాల్‌రెడ్డి, ఆర్ కొమురయ్య, గోక నాగేందర్, ఎం. రామస్వామి, దొంతి రాజిరెడ్డి పాల్గొన్నారు.

# బదిలీ పదోన్నతులను నిర్లక్ష్యం చేయడం తగదు



**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**
ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబందించిన బదిలీలు పదోన్నతులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగులు ఎదురు చూస్తున్న ఇప్పటి వరకు ఈ ప్రక్రియ చేపట్టకపోవడం సరికాదన్నారు. అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద మొత్తంలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పాఠశాలలో స్వేచ్ఛాయుత శాస్త్రీయ విద్యాభోధన కొనసాగాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ నెల రెండున నిజామాబాద్ జిల్లాలో ఓ ఉపాధ్యాయుడిని కులం పేరుతో దూషించి అవమానించారన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏఎంవో సారయ్య, తహసీల్దార్ బన్సీలాల్, ఎంఇవో రత్నమాల, ఏఎస్‌వో ఫ్లోరెన్స్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు సరళ, కొమురయ్య, ఉమాశంకర్, నర్సయ్య, వీరన్న కట్టస్వామి, వెంకటయ్య, రవి, మంజుల రాణి తదితరులు ఉన్నారు.

# అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ కమిటి ఎన్నిక

**నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త**



అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలానికి చెందిన అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లస్టర్ ఇంచార్జి పెండ్యాల హరిప్రసాద్ ప్రకటించారు. అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాంపెల్లి శ్రావణ్‌కుమార్, ఉప అధ్యక్షులుగా గాజుల క్రిష్ణ, ఇడంపాక యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ఉప్పలయ్య, సంయుక్త కార్యదర్శులుగా పూజారి యాకయ్య, నీలం రవి, కోశాధికారిగా సముద్రాల కట్టయ్య, కార్యవర్గ సభ్యులుగా మంగిశెట్టి ఐలయ్య, గుంటుక సోమయ్యలను ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా కొమ్ము దయాకర్, ఉపాధ్యక్షులుగా కోరుకుండ అశోక్, మాసం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల కుమారస్వామి, సహాయక కార్యదర్శి మంగిశెట్టి కుమారస్వామి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, క్లస్టర్ సభ్యులు అడ్వకేట్, బండి శివకుమార్, నెక్కొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి



**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**
పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించాలని జిల్లా అకాడమిక్ అధికారి మాలోతు సారయ్య అన్నారు. ఈ మేరకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇవో రత్నమాల అధ్యక్షతన పాఠశాల నిధులపై మంగళవారం ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికారి మాట్లాడుతూ ఈ నిధులు ఎస్‌ఎంసి చైర్మన్, హెచ్‌ఎంల జాయింట్ అకౌంట్‌లో జమ అవుతాయన్నారు. వీటిని పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి పైస ఖర్చు వివరాలు సంబందిత రికార్డులలో నమోదు చేయాలన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటిస్తూ బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించాలన్నారు. ఎవరైనా ఉపాధ్యాయులు సెలవుల్లో వెళితే కాంప్లెక్స్ హెచ్‌ఎంకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టమ్ అనాలిస్టు చైరాలు, తొలిమెట్టు నోడల్ అధికారి ఫ్లోరెన్స్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు సరళ, రజిని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మోహన్‌రావు, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, జ్యోతి, రవీందర్‌రెడ్డి, భద్రయ్య, ఇంద్రయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేసి కంటి వెలుగును విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**
అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల స్పెసల్ ఆఫీసర్ బాల కృష్ణ అన్నారు. ఈ నెల 18 నుండి చేపట్టబోయే రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఒక్క వైద్య ఆరోగ్య శాఖే కాకుండా వివిధ శాఖల అధికారులు, అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి సహకారాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం మొదలైన నాటి నుండి పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇందుకు త్వరలోనే దీనిపై సమావేశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, ఎంపిడివో ప్రకాష్, వైద్యాధికారి సుమన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానిక యువజన సంఘం ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్ఐ మహేందర్‌ను కలిసి ఇందుకు సంబందించిన కరపత్రాఉల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కబడ్డీ క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. క్రీడల యొక్క ప్రాధాన్యత గుర్తించి ఆసక్తి కల వారు పోటీల్లో పాల్గొనాలన్నారు. వారు 9010781920, 9110349626 నెంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో యువకులు, చింతకింది శివకృష్ణ, పరికి మధుకర్, పులిరాజ్‌కుమార్, ఏనుగుతల నరేష్, కోటి, అశోక్, సతీష్, అజయ్ ఉన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి రాజకీయం

**♦మోడీ పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్నాడు ♦తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ♦ఎన్నికల హామీలను విస్మరించిన సిఎం కేసిఆర్ ♦కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి ♦ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క**



ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతవిద్వేశాలను రెచ్చగొట్టి రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రజల దీవెనలు కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన విస్మరించారని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరీ చేయాలని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చేస్తుంటే నరేంద్ర మోడీకి కళ్ళ మండుతున్నాయని, రాహుల్ గాంధీ ప్రజల్లో అపూర్వ స్పందన వచ్చిందని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. సిఎం కేసిఆర్ పేద ప్రజలకు ఒరిగెందేమి లేదని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని హామి ఇచ్చి విస్మరించాడని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానని ఇంత వరకు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి రూ. 3016 లు ఇస్తానని ఇవ్వలేదని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరింతగా ఆశీర్వదించాలని, కార్యకర్తలకు, ప్రజలు అండగా ఉంటానని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ఆకుతోట చంద్రమౌళి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, సర్పంచులు మాడ ప్రకాశ్, చేడ సారంగం, సుమన్, ఎండి. అహ్మద్ పాషా, రాంబాబు, ఎంపిటీసీ జంగిలి శ్రీలత రవి, బానోతు భాస్కర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైన ప్రభాకర్, బీసీ మండల అధ్యక్షులు బుస సాంబయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ గణేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి సిద్దం రాఘవేందర్, అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి జంగిలి రవి, చక్రపురాజు, మాజీ వైస్ ఎంపిపీ చక్రపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎండీ. రహీమోద్దీన్, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, కొంపెల్లి రాజిరెడ్డి, వక్కల నర్సయ్య, బొడ్డు మొగిలి అన్ని గ్రామాల అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సహకార సంఘం చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటీసీలు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ మరణం పార్టీకి తీరని లోటు

**●పిల్లల చదువులు, ఒకరికి ఉద్యోగం నా బాధ్యత ●కుటుంబ సభ్యులతో చరవాణిలో మాట్లాడిన ●మున్సిపల్, ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ●కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీ చైర్మన్ ●కుసుమ జగదీశ్వర్, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**



ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జి మల్లికార్జున్ మృతి పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి తాను పూర్తి అండగా ఉంటానని మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మల్లికార్జున్ మృతి విషయం తెలుసుకున్న ఆయన చరవాణిలో కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబానికి ఆసరాగా ఉంటానని, పిల్లల చదువు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే బాధ్యత నాదేనని ఆయన అన్నారు. కాగా తెలంగాణ ఉద్యమకారుడు ములుగు జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు గజ్జి మల్లికార్జున్ మరణ వార్త విన్న జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు సోమవారం పస్రా గ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లికార్జున్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గజ్జి మల్లికార్జున్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎంతో చేశాడని, గుండెపోటుతో మృతి చెందాడని తెలుపడంతో తాను దిగ్భ్రాంతి చెందనని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎంతో అంకిత భావంతో పనిచేసిన మల్లికార్జున్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటామని వారికి ఎలాంటి సమస్య వచ్చినా పార్టీ ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షులు సూరపనేని సాయిబాబు, ప్రధానకార్యదర్శి లకావత్ నర్సింహ నాయక్, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మోహన్ తదితరులు ఉన్నారు.

## మలిదశ ఉద్యమంలో మరువలేని నాయకుడు

**గజ్జి మల్లికార్జున్ మృతి బాధాకరం**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**

ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ములుగు ప్రాంతంలో అహర్నిశలు ఉద్యమించిన గొప్ప నాయకుడు గజ్జి మల్లి కార్జున్ అని బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గజ్జి మల్లికార్జున్ ఆకస్మిక మృతి చెందాడనే విషయం తెలుసుకున్న సుధీర్ యాదవ్ మంగళవారం పస్రా గ్రామానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి 2 ఎంపిటీసీ జన్నారపు శ్రీను కౌశెట్టి రాజు, గాయం రమేష్ రెడ్డి, పసుల కార్తీక్ అక్రమ్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం

**సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్**

ములుగు, జనవరి 10, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక నూతన క్యాలెండర్ 2023ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లాంటి చిన్న రాష్ట్రాలు ఏర్పడితే అధిక జనాభా కలిగిన వారికి అధికారం వస్తుందని అంబేద్కర్ తెలిపారని, అంబేద్కర్ స్పూర్తితో దళిత బహుజనులు పోరాటం చేశారని అన్నారు. దళిత బహుజనులు నిరంతరం పోరాటం చేసినప్పుడే రాజ్యాధికారం వస్తుందని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పూనం శోభన్, జిల్లా కార్యదర్శి కోరె రవి యాదవ్, నియోజకవర్గం అధ్యక్షులు పోరిక శ్యామల్ నాయక్, పోలెపాక యాకయ్య మాదిగ, గూడెల్లి ఓదెలు, మహ్మద్ ఉస్మాన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జాతీయ స్థాయి చిత్ర కళల పోటీల్లో ఏడు బంగారు పతకాలు

**- విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం**



ములుగు టౌన్, జనవరి 10, ప్రభాతవార్త : కోనసీమ చిత్ర కళా పరిషత్, కోరసాల ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 33వ జాతీయ స్థాయి చిత్ర కళల పోటీల్లో జాకారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఏడు బంగారు పతకాలను సాధించారు. విజేతలైన రిషిక్ ఇంటర్, రాహుల్ పదవ తరగతి, సాయిచరణ్ తొమ్మిదవ తరగతి, సుమంత్ ఎనిమిదవ తరగతి, శివసాయి, జాషువా, సిద్దేశ్వర్‌లను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, శ్రీధర్‌రావు, సత్యం, రవి, రాంచంద్రం, బాలకృష్ణ, రాజునాయక్, వినోద్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కేంద్ర నిధులను కాజేయడం సరికాదు

ములుగు టౌన్, జనవరి 10, ప్రభాతవార్త : వచ్చిన కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం కాజేయడం సరికాదని వైఎస్సార్‌టీపీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ బద్దుల లక్ష్మి అన్నారు. వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్‌లు అప్పులు తెచ్చి గ్రామాభివృద్ది పనులు చేపిస్తే బిల్లులు చెల్లించడం లేదని, కార్మికుల వేతనాలతో పాటు ఇతర బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలోయువజన విభాగం అధ్యక్షుడు అన్న తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్, ప్రచార కార్యదర్శి భిక్షపతి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## టీబీఈఎస్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా పోరిక దశరథ్



ములుగు టౌన్, జనవరి 10, ప్రభాతవార్త : తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ములుగు జిల్లా అధ్యక్షులుగా పోరిక దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోరిక విజేందర్ నాయక్, జిల్లా కోశాధికారిగా అజ్మీర దశరథ్‌లను ములుగు జిల్లా నూతన కమిటీగా నియమిస్తూ టీబీఈఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పీపీ రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి రామ రాథోడ్‌లు మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా కమిటీకి టీబీఈఎస్ఎస్ రాష్ట్ర కమిటీ తరుపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ బంజారా ఉద్యోగస్తుల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ సూచనల మేరకు నిర్విరామంగా కృషి చేస్తామని అన్నారు. తమ ఎంపికకు కృషి చేసిన రాష్ట్ర కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




# కవి కి విరమణ.. రచనలకు అంతం ఉండదు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త : కవి కి విరమణ.. రచనలకు అంతం ఉండదని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగ విశ్రాంత ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ పెద్ది వెంకటయ్యచే రచించబడిన మూడుపుస్తకాలను విశ్వవీణ కవితా సంపుటి, చైతన్య రథం, అంబేద్కర్ మళ్లీ పుట్టాడు నాటికల గ్రంథాలను యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన వైస్ ఛాన్సలర్ లాడ్జ్‌లో నిర్వహించిన సభలో ఆవిష్కరించారు. కవి యొక్క సృజనాత్మకత, బలమైన గొంతుక రచనల్లో కనబడుతుందని, రచనల్లో తాత్వికత, మానవీయ స్పర్శ, విశ్వజనీయత ఉండాలని తద్వారా విశాలత, జీవితంపట్ల గౌరవం, మనిషిపట్ల వాత్సల్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాకవి డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావుకు చైతన్య రథం నాటిక పుస్తకాన్ని అంకితం చేశారు. అదే విధంగా అంబేద్కర్ మళ్లీపుట్టాడు నాటిక



పుస్తకాన్ని డాక్టర్ చిర్ర రాజుకు అంకితం చేశారు. విశ్వవీణా కవిత సంపుటిని పెద్దిస్వరూపకు అంకితం చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వి.రాజశేఖర్, డాక్టర్ కరుణాకర్, సిహెచ్. రాజ్ కుమార్, టి.ఆశీర్వాదం, శ్రీధర్ లోద్, శేషు, ఆదిరెడ్డి, రణధీర్‌రెడ్డి, హరి, శ్రీలత, భిక్షపతి, జ్యోత్స్న, జి.కృష్ణయ్య, భాస్కర్, ఎం. లింగయ్య, సదాశివ, శంకర్, నాగయ్య, రమేష్, సత్యం, కనకయ్య, నిరంజన్, సునీత పాల్గొన్నారు.

# పలు పార్టీల నుండి బిజెపిలోకి చేరిక



నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త పట్టణంలో వివిధ పార్టీల నుండి బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలోకి 70మంది చేరారు. ఈ సందర్భంగా గోగుల మాట్లాడుతూ రాభోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ప్రధాని పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారిగా చేరుతున్నట్లు వారన్నారు. అనంతరం చేరిన వారిలో నర్సంపేట నియోజకవర్గ పలు గ్రామాల యువకులు దేశ్ని రవితేజ, రావరపు సంతోష్, చొప్ప రి చంటి, కోల హేమంత్, కిరణ్, తోట శివ, సింగారపు సూర్య ప్రకాష్, చెల్పూరి జాయ్‌కుమార్, వల్లె నాగరాజు, అల్లెకుంట్ల దిల్ మహేష్, తిమ్మరాజ్‌పల్లి గౌతమ్, తిమ్మరపెల్లి గణేష్, వంశీ, కొమ్ము మిన్ను, పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.

# లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ధ్వజస్థంబం దహనం

దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త మండలంలోని తిమ్మంపేట లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలోని ధ్వజస్థంబాన్ని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దహనం చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం ఆలయ పూజారి రామానుజాచార్యులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆలయం చేరుకోగా ధ్వజస్థంబం కాలి పోతున్న స్థంబాన్ని చూసి ఇరుగు పొరుగు వారి వచ్చి ధ్వజస్థంబ మంటలు ఆర్పారు. అప్పటికే ధ్వజ స్థంబం కేలే దశకు చేరుకుంది. పూజారి రామానుజాచార్యులు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని ఏసిపి సంపత్‌రావు, సీఐ సూర్యప్రసాద్‌లు పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.



# ప్రజాసేవ కార్యక్రమాల్లో ముందున్న రెడ్‌క్రాస్ పాలకవర్గం

– చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రస్తుత రెడ్ క్రాస్ పాలకవర్గం ప్రజా సేవా కార్యక్రమాలలో ముందువుందని పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అభినందించారు. మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సమీకృత కార్యాలయ భవనంలో(కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్) లో సర్వసభ్య సమావేశం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పాల్గొని రెడ్ క్రాస్ సొసైటి ఫౌండర్ జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా



హన్మకొండ క్రాస్ చైర్మన్ డా. విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. పాలకవర్గ సభ్యుడు పాపిరెడ్డి, గడిచిన సంవత్సరాల వార్షిక నివేదిక 2018-19 నుండి 2021- 22వ ఆడిటెడ్ అకౌంట్స్ రాభోయే సంవత్సర ఆధాయ ఖర్చుల అంచానాపై వివరించారు.

చీఫ్‌విప్ మాట్లాడుతూ...

ప్రస్తుత పాలకవర్గం ప్రజా సేవ కార్యక్రమాలలో ముందువుందని పాలకవర్గాన్ని అభినందించారు. ఈక ముందు కూడా తనవంతుగా రెడ్ క్రాస్ సొసైటికి సహాయ సమకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటి సేవా తత్పరతతో కూడినదని ప్రస్తుతం పాలకవర్గం అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి హన్మకొండ వైస్ చైర్మన్ డా.కే.సుధాకర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి చట్టం ఎత్తివేతకు కేంద్రం కుట్ర

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వ కుట్ర చేస్తుందని దళిత బహుజన ఫ్రంట్ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ డీబీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధిహామి చట్ట పరిరక్షణ ఉద్యమంలో భాగంగా మంగళవారం నాడు హన్మకొండలో ఉపాధిహామి హామీ హక్కుల పరిరక్షణలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ దేశంలో వలసలను నివారించడానికి ఉన్న గ్రామంలో పని కల్పించడానికి 2005 సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వం ఉపాధిహామి చట్టాన్ని తీసుకువస్తే గత ఎనిమిది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం ఉపాధిహామి చట్టాన్ని అడుగడుగున నీరుగార్చుతూ కూలీలకు పనికల్పించకుండా నిర్లక్ష్యం వస్తుందని, ఉపాధి హామి పని వల్ల గ్రామాలలో పేదలు, కూలీలు అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వరకు ఉపాధిహామి చట్టం పరిరక్షణ ఉద్యం చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మంచ రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు భిక్షపతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర సంపూర సంపూర తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐసెట్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య పి.వరలక్ష్మీ



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త : టీ ఎస్ ఐ సెట్-2023 కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్యులు, టీఎస్ఐసెట్-2023కన్వీనర్ ఆచార్య పి.వరలక్ష్మీ తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రిని హైదరాబాద్‌లోని కౌన్సిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

## కేయూ డిగ్రీసెమిస్టర్ పరీక్షలో 21మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త : కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలలో 21మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త మండలంలోని చిన్న కొర్పోల్ గ్రామం మర్లబడ్డ తండాలో మూడు బికి అనారోగ్యంతో మృతి చెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్ర నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: కాళోజి కళాక్షేత్ర నిర్మాణం జూన్ రెండు లోపు త్వరితగతిన పూర్తి చేయాలని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం హనుమకొండలో కొనసాగుతున్న కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వినయ్‌భాస్కర్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, కూడా వైస్ చైర్మన్ బల్దియా కమీషనర్ ప్రావీణ్య, కూడా చైర్మన్ సుందర్‌యాదవ్‌లతో కలిసి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్ర పనులలో వేగం పెంచి తెలంగాణ అవతరణ దినోత్సవం అయిన జూన్ రెండవ తేదిలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూడా ప్రాజెక్టు ఆఫీసర్ అజిత్‌రెడ్డి, ఈఈఈ భీంరావు, హర్టికల్చర్ ఆఫీసర్ వేణుగోపాల్, టూరిజం అధికారి శివాజీ, కాళోజి, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరావు అధికారులు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎ.సి.ఎస్ చైర్మన్ రౌడీయిజం

### ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న చైర్మన్

### ప్రశ్నించిన వారిపై రౌడీమూకలతో దాడి

### స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చైసిన బాదితుడు



**హసన్‌పర్తి ప్రబాతవార్త జనవరి 10:**
మైనింగ్ పేరుతో ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండి కొడుతున్న పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పై ఓ బాదితుడు స్థానికి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ప్రభుత్వ స్థలంతో పాటు తన ప్రైవేట్ భూమిలో అక్రమంగా చొరబడి మొరం తోడుతున్నాడని అడ్డుకోబోతే తన అనుచరులు కొందరు రైడీ మూకలతో దాడి చేయించాడని చింతగట్టు గ్రామానికి చెందిన బిల్ల రవిందర్ అనే వ్యక్తి మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ హసన్‌పర్తి మండల సొసైటీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బిల్ల ఉదయ్ కుమార్ రెడ్డి మునిపల్లి గ్రామ శివారులో 157, 158 సర్వేనంబర్‌లో తవ్వకాలు చేపట్టాడు. ప్రభుత్వ భూమిలోనే కాకుండా తన స్వంత భూమిలో తవ్వకాలు చేపట్టాడని అదేంటని ప్రశ్నిస్తే తనపై దాడులకు పాల్పడ్డాడని తెలిపారు. మెనింగ్ అధికారులు, స్థానిక అదికార పార్టీ నాయకులు అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ భూమి లీజుపేరుతో చుట్టుపక్కల ప్రైవేట్ భూములను అక్రమిస్తున్నాడని 123,124 సర్వేనంబర్‌లో అర్ధరాత్రుల్లు మొరం తవ్వకాల్లు చేసి లక్షల రూపాయలు ప్రభుత్వానికి రాయల్టీని ఎగ్గొడుతున్నాడని స్థానికంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. అర్ధరాత్రులు మొరం క్వారీలో బ్లాస్టింగులు చేయడంతో గ్రామాల్లో ఇండ్లు బీటలు పారుతున్నాయని తక్షణమే సంబందిత అదికారులు స్పందించి బిఆర్ఎస్ నాయకుడు పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బిల్ల ఉదయ్ కుమార్ రెడ్డిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## వరంగల్ వార్త

## కోటి మొక్కుల వీరభద్రుడికి కళ్యాణ మహోత్సవం

### వీరభద్రుడికి పట్టు వస్త్రాలు బహుకరణ

### ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పిచైర్మన్ సుదీర్ కుమార్



**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 10:**
కోటి మొక్కుల కొత్తకొండ వీరభద్రుడి కళ్యాణం కమణీయం కడు రమణీయంగా అంగరంగ వైభవంగా లక్షలకొలది భక్తుల నడుమ మంగళవారం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానిక హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు వేద మంత్రోత్సవాల నడుమ వీరభద్రునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారులు నిర్వహించిన లోక కళ్యాణార్థం గణపతి పూజ, శూవశుద్ధి పుణ్య వచనం పంచగవ్య పాషిక బీరభద్ర స్వామి శ్రీ భద్రకాళి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను విషేషంగా అలంకరించి మేళతాలాల మధ్య కళ్యాణ మండపం వరకు సమస్త భక్తుల నడుమ తోడుకుని వచ్చి సర్వంగా సుంధరంగా ఆకర్శించింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవి, ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమార స్వామి, ఆలయ ఈవో కిషన్‌రావు, స్థానిక సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపిటిసి రాజమణి శ్రీనివాస్, ఎల్కతుర్తి సిఐ శ్రీనివాస్, ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై మౌనిక రెడ్డి, వివిద గ్రామాలప్రజలు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## ముందు చూపుతోనే కంటి వెలుగు కార్యక్రమం

### జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్ కుమార్

**భీమదేవర పల్లి ప్రభాతవార్త జనవరి 10:**
రాష్ట్రం ప్రభుత్వం ముందు చూపుతోనే కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిందని జడ్పీ చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ అన్నారు. మంగళవారం ఎంపిడివో ఎల్ బాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జడ్పీ చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ హజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని స్తానిక గ్రామాల ప్రజలు యువకులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశంల ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు, ఎక్కడ లేని విధంగా అవధుత్వ నిర్మూలన పథకం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యమ్రంలో ఎంపిపి జక్కుల అనిత రమేష్, జడ్పిటిసి వంగ రవి, వంగర పిహెచ్‌సి డా.శ్రీనాథ్, డా.రాజేశ్వర్ రావు, వైస్‌ఎంపిపి ఎర్రా జిల్లా కోఆప్షనన సభ్యులు అధ్యక్షులు షరీపుద్దీన్, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, మల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొంరయ్య, రంగయ్య పల్లి సర్పంచ్ యమా రాము, రత్నగిరి సర్పంచ్ వంగ రమేష్, మాణిక్యాపూర ఎంపిటిసి గోపి శర్మ, రత్నగిరి ఎంపిటిసి మమ్మద్ వలి, తదితరులు పాల్గొన్నారు.



## కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 10:**
ఖిలావరంగల్ మండలంలోని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రంను ములుగు అడిషనల్ కలెక్టర్ ఇంచార్జి నాగ పద్మజ, డిఆర్‌డిఎ ఎపిడి వెంకటనారాయణ మంగళవారం సందర్శించారని కృషి విజ్ఞాన శాస్త్ర వేత్త డా.రాజన్న తెలిపారు. ములుగు జిల్లాలో వంద రోజుల పని కింద లబ్దిదారులకు ఉన్నతి పథకం కింద శిక్షణ ఇవ్వడం గురించి కెవికె వారితో చర్చించారు. కెవికె చేపట్టే విస్తరణ కార్యక్రమాలను రైతులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను అదనపు కలెక్టర్‌కు కెవికె ప్రదాన శాస్త్ర వేత్త డా.ఎన్ రాజన్న వివరించారు. కెవికు ప్రదర్శన క్షేత్రాలైన అజొల్ల యూనియన్, వర్మ కంపోస్ట్, న్యూట్రి గార్డెన్, రాజశ్రీ కోళ్ల యూనిట్, చేపల చెరువులను అదనపు కలెక్టర్ సందర్శించి అడిగి తెలుసుకున్నారు.

## అత్యాధునిక హంగులతో వరంగల్ బస్‌స్టేషన్ నిర్మాణం

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 75 కోట్లతో ఆధునిక హంగులతో నూతనంగా నిర్మించనున్న వరంగల్ బస్టేషన్ డీపీఆర్ స్థలం పరిశీలించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా కలెక్టర్ గోపి, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య కుడా చైర్మన్ సుందర్ రాజన్, పోలీసులు, అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఎవరూ ఊహించలేని విధంగా వరంగల్ కొత్త బస్‌స్టేషన్ అత్యాధునికమైన నిర్మాణంతో వరంగల్ జిల్లా ప్రజలకు మెరుగైన సేవలతో పాటు రవాణా సౌకర్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బస్టాండ్ నిర్మాణం నూతన హంగులతో చేపట్టడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వరంగల్ ఎంతో గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని అంతేకాకుండా రూ. 1100కోట్లతో మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నిర్మిస్తున్నామని నియోజకవర్గంలో రోడ్లు డ్రైనేజీ పూర్తికావస్తున్నాయని బస్టేషన్ పనులు అతిత్వరలోప్రారంభిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఇందులో భాగంగా కుడా చైర్మన్ సుందర్ రాజన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పట్టుదలతోనే నూతన బస్టేషన్ నిర్మాణం సాధ్యమవుతుందని ఎన్నో ఏండ్ల వరంగల్ బస్టేషన్ నిర్మాణం కల నిజమవబోతుందని ఆయని తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## హమాలి కార్మికుడికి ఘన నివాలి

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 10:**
నగరంలోని 43వ డివిజన్ గ్రామానికి చెందిన ఎఫ్‌సిఐ సీనియర్ హమాలి కార్మికుడు ఎర్ర యాకుబ్53 సంవత్సరాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. అతని మృతి పట్ల స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ మృతిని స్వగ్రుభానకి చేరుకుని పార్థివ దేహానికి పూల మాల వేసి నవాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్తాపన

**నడికూడ.ప్రభాతవార్త:**
నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో కోటి రూపాయలతో అభివృద్ది పనులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్తాపన చేశారు.మండలంలోని సర్వాపూర్,నర్స క్కపల్లి,నడికూడ,ధర్మారం గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే ఒక్కో గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలతో ఎమ్మెల్యే శంకుస్తాపన చేశారు.అలాగే నడికూడలో 20 లక్షలతో మహిళా భవనం,సర్వాపూర్ గ్రామంలో 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్తాపన చేశారు.భవన నిర్మాణ స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ది పథంలో ముందంజలో ఉన్నాయన్నారు.సీఎం కేసీఆర్ గ్రామాలు ఆర్దికంగా అభివృద్ది చెందాలనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిదులు,మండల అధికారులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంధ రహిత తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి10 ప్రభాతవార్త : అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం డివిజన కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అత్యావసర మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాజకీయ కోణంలో కాకుండా ప్రజల క్షేమం కొరకు ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వం ఈనెల 18న రాష్ట్రమంతా రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో 827 కంటి వెలుగు బృందాలు పనిచేస్తే ఈసారి 1500బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి అనుగుణంగా ఐదు శాతం బఫం టీమ్‌లు సిద్ధం చేయడం జరిగిందన్నారు. వందరోజుల్లో 1.50కోట్ల మందికి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రెండోవిడత కంటివెలుగు నిర్వహణకోసం ప్రభుత్వం రూ. 200కోట్లు మంజూరు చేసిందన్నారు. సెలవుదినాల్లో తప్ప ప్రతీ వరినకంగ్‌డేలోఉదయం 9గం టల



నుంచి సాయంత్రం 4గంటల వరకు క్యాంపు కొనసాగుతుంద న్నారు. పరీక్షలు నిర్వహించి అక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రతీ గ్రామంలో కంటివెలుగు శిబిరం ఏర్పాటు ఉంటుందని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, డిఎల్‌పీవో వెంకటప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ పాల్గొన్నారు.

# విద్య,వైద్యరంగానికి పెద్దపీట..

**-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి10 ప్రభాతవార్త : కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిలో పోటీపడి అప్పుడు సీఎం కేసీఆర్‌ను విమర్శించాలని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్రంలోని బీఆర్ఎస్‌సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందం రెడ్డి గృహప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎంఆర్‌ఎఫ్ పేదవర్గాలకు ఒకవరంలాంటిదని, కార్పోరేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుని అప్పులపాలైన వారికి ప్రభుత్వం అందించే సీఎం ఆర్‌ఎఫ్ కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలుమండలాల్లో లబ్ధిదారులకు రూ.19.18లక్షల విలువగల చెక్కులను అందించి 54మందికి ఆర్థికసాయం చేయడం జరిగిందన్నారు. మన రాష్ట్రానికి నిధులు రాకుండా బీజేపీ కునరటతో అడ్డంకులు సృష్టిస్తుందని, ప్రధాని మోడీ సిగ్గుతో తలవంచుకోవాలని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్లలో ఏమి ఒరగబెట్టారని, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. ఈనెల 19న తెలంగాణ పర్యటనకు వస్తున్న మోడీ తెలంగాణకు ఏమీ చేశారో చెప్పాలని డిమాండ్‌చేశారు. తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం,



బయ్యారం స్టీల్‌ఫ్యాక్టరీ, ఖాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా ప్రధాని మోడీ తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఈనెల 12,13,14తేదీలలో చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదెవెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుల పోగుల సారంగపాని, లింగారెడ్డి, సంపత్‌రెడినడ, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎంపీటీజీ రజాక్‌యాదవ్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీబలోపేతం కోసం గ్రామశాఖ కీలకం




**- ఎమ్మెల్యే రాజయ్య**

జఫర్‌గడ్, జనవరి10 ప్రభాతవార్త : పార్టీ బలోపేతంకోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పార్టీ అభివృద్ధిలో గ్రామశాఖ కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జఫర్‌గడ్ మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క గ్రామశాఖ అధ్యక్షునిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు రడపాక భాస్కర్, కొడారి నాగరాజు, ఎం.కుమారస్వామి, నాయిని నరేష్, ఎర్ర నరేష్, అనిల్, యాకయ్య, నల్లతీగల రవి,సుతారి అశోక్, శ్రీధర్ , కుల్లరాజు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల వివరాల సేకరణ

లింగాలఘణపురం, జనవరి10 ప్రభాతవార్త : నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు మంగళవారం లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి నేటి వరకు ఇంటింటికి అందిన సంక్షేమ పథకాల వివరాలుసేకరిస్తున్న పార్టీశ్రేణులు సర్పంచ్ పెండ్లి దేవేంద్రమోహన్‌రెడినడ, ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి ముతినేని ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షులు పెండ్లి కర్ణాకం రెడ్డి, శేఖర్‌రెడ్డి, సురేష్, మాజీ సర్పంచ్ సత్యనారా యణ, రాజు, ఎడ్లకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.



జనగామ వార్త



# జాతీయస్థాయిలో పేరున్న రాజకీయ నేత రాపోలు ఆనందభాస్కర్



కొడకండ్ల, జనవరి10 ప్రభాతవార్త : మండలకేంద్రంలో రాజ్యసభ మాజీ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్ మంచివక్త, మేధావి, జాతీయస్థాయిలో పేరున్న రాజకీయ నేత అని అలాంటి వ్యక్తి కొడకండ్ల ముద్దుబిడ్డ కావడం మనకు గర్వకారణమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కొడకండ్లలో ఉన్న ఆనంద భాస్కర్ నివాసానికి మంత్రి తొలిసారిగా వచ్చిన సందర్భంగా ఆయన ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాకీయాలకు అతీతంగా రాపోలు ఆనందభాస్కర్‌ను అభిమానిస్తానన్నారు. పార్టీలు వేరైనా నేను ఎప్పుడు కనిపించినా సలహాలు ఇచ్చేవారని, మనపఆర్టీలో చేరడం మన అదృష్టం అన్నారు. టెక్స్‌టైల్ పార్కు త్వరలో కేటీఆర్ చేతులమీదుగా పనిమొదలు పెట్టించి చేనేతకు పని కల్పిస్తామని, 12వ తేదీన మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయ ప్రారంభానికి, 18వ తేదీన బీఆర్ఎస్‌పార్టీ తొలి బహిరంగ సభకు పెద్దఎత్తున రావాలన్నారు. అలాగే కంటివెలుగు మంచి కార్యక్రమమని, వంద రోజుల ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపు పూర్తయ్యేవరకు ముఖ్యనాయకులు అంతా అక్కడే ఉండాలని వందరోజుల కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఆనందభాస్కర్‌పార్టీలోకి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆనందభాస్కర్ మాట్లాడుతూ తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఆపన్నులకు పెద్దకొడుకని, అదేవిధంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు పూర్వ ఉమ్మడి వరంగల్‌జిల్లాకు పెద్దకొడుకని వీరిద్దరిని మనం కాపాడుకోవాలని, ఇందులో నావంతు సాయం పూర్తిగా అందిస్తానన్నారు. కేసీఆర్ సంకల్పం సిద్దించాలంటే అందరు ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.అమరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



రఘునాథపల్లి, జనవరి10 ప్రభాతవార్త : రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది కృషిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలపరిషత్ ఆవరణలో గల రైతు వేదికలో మంగళవారం కంటివెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మొదటి విడత కంటివెలుగు కార్యక్రమం 82కంటివెలుగు బృందాలు పనిచేయడంతో 1లక్ష 50వేల మందికి కంటిపరీక్షలు చేయడం జరిగిందని, దీనికి అనుగుణంగా తగిన మందులు, అద్దాలు అందించడం జరిగిందన్నారు. రెండోవిడత రాష్ట్ర ప్రభుత్వం రూ.2.5కోట్లు మంజూరు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 1500బృందాలను ఏర్పాటు చేసిందని తెలిపఆరు. పరీక్షలు చేసిన వెంటనే అవసరమైన వారికి కంటిఅద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 13నుంచి ప్రారంభమై వందరోజుల పని దినాల్లో కోటిన్నర మందికి కంటిపరీక్షలు చేయడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేస్తారని ఈ అవకాశానికి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, ఎంపీడీవో మహ్మద్ హాషీం, తహసీల్దార్ మహ్మద్ అన్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కమలహాసన్, ఎంపీవో వెంకటేశ్వర్లు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శివకుమార్, డీసీఓ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.




# రైతు రుణమాఫీని విస్మరించిన కేసీఆర్ ప్రభుత్వం

**-కొనుగోలు కేంద్రాల్లో రైతులను దోపిడీ చేస్తున్నారు -ధరలను అదుపు చేయడంలో కేసీఆర్ సర్కార్ విఫలం -రైతుబంధు ఓచేతితో ఇచ్చి మరో చేతితో లాక్కుంటుంది -ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ధ్వజం**



మల్హర్‌రావు, జనవరి 10, ప్రభాతవార్త
లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయానికి 24గంటల కరెంటు, నిత్యావసర ధరలను అదుపు చేయడంలో కేసీఆర్ సర్కారు పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం ఎన్ని ఎకరాలలోపు అందిస్తుందో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతుబంధు ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి ఓచేతితో ఇచ్చి మరో చేతితో లాక్కుంటుందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించక పోగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై క్వింటాలుకు 10కిలోల కోత విధిస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు. తాడిచర్ల ఓసీపీలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సర్పంచ్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యువజన నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, లింగన్నపేట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు -కాటారంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ**



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త
ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో 36మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..సంక్షేమ పథకాల్లో ఎవరైనా చేతులు కదిపినా వెంటనే అధికారులకు సమాచారం చేరవేసి సమస్య పరిష్కారి ంచుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాల విషయాల్లో అధికారులకు పారదర్శకంగా ఉండి పేదలకు అండగా నిలవాలని సూచి ంచారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ లక్కాకుల జీవాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, బోడ మమత-నరేష్, నాయబ్ తాసీల్దార్ రామ్మోహన్, సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అయ్యప్ప అశీష్షులు ఉండాలి

**-ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష ఏర్పాటు**



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలుగాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం(భిక్ష) ఏర్పాటు చేసి స్వాములకు వడ్డించారు. ఈసందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి ఆశీష్షులు ప్రతి ఒక్కరికి ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ఎంపిటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, వీరాపూర్ శంకరాంపల్లి సర్పంచ్‌లు వేమునూరి రమేష్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి,కర్ర ఉమాశంకర్, పసుల మొగిలి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంటి వెలుగుపై అవగాహన సమావేశం

మహముత్తారం, జనవరి 10, ప్రభాతవార్త
ఈనెల 18నుండి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మహముత్తారం, నల్లగుంట మీనాజీపేట గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రనాథ్ తెలిపారు. అనంతరం గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నేడు ఉదయం 11గంటలకు మండల ంలోని ప్రజాప్రతినిధులకు ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిర ంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కావున మండల పరిధిలోని జెడ్పీటీసీ, ఎంపిటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరై విజవయవంతం చేయాలని కోరారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




మల్హర్‌రావు, జనవరి 10, ప్రభాతవార్త
కొయ్యూర్ నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వడ్లకొండ నరేష్‌ను మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బండి రాజయ్య మంగళవారం మార్యద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారివెంట సీనియర్ యువ నాయకులు బూడిద సతీష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నారమళ్ల నవీన్, తిక్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు..



మల్హర్‌రావు, జనవరి 10, ప్రభాతవార్త
ప్రభుత్వ పథకాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా ఉండరాదని, అర్హులైన పేదలను గుర్తించి వెంటనే సంక్షేమ పథకాలను అందజేయాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని తాడిచర్ల, పెద్దతూండ్ల, రుద్రారం, మల్లారం, వల్లెంకుంట తదితర గ్రామాల్లోని లబ్దిదారులకు మంజూరైన 29కళ్యాణలక్ష్మీ చెక్కులను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావుతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..లబ్దిదారులు కళ్యాణలక్ష్మీ మంజూరులో ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఓసీపీకి డేంజర్ జోన్‌లో కోల్పుతున్న జెన్‌కో నెంబర్ వేసిన ప్రతి ఇంటిని ఇంజనీర్ అధికారులతో కొలతల ప్రకారం పరిహారం, జీపి రికార్డుల్లో లేని ఇండ్లను రికార్డుల్లో నమోదు చేయించాలని నిర్వాసితులు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో రెవెన్యూ అధికారులు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వలేదని పెద్దతూండ్ల సర్పంచ్ ఎనగంటి విజయ ఆరోపించారు. ప్రోటోకాల్ విస్మరించడంపై ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరిత, ఎఎస్ఓ శివ, సర్పంచ్‌లు విజయ-నాగేశ్వర రావు, శనిగరం రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి రావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీధర్‌బాబు పరామర్శ



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త
కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలో వడ్లకొండ మల్లేష్, పొన్న లస్మక్కలు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పురుషోత్తం మల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవి కుమార్, మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, బాపు, పోచయ్య, సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

**-రూ.50,116 అందజేసిన చీమల రాజయ్య దంపతులు**



కాటారం, జనవరి 10, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన చీమల పద్మ-రాజయ్య పటేల్ దంపతులు రూ.50,116లను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా వారిని ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొట్టె శంకరయ్య, కొట్టె ప్రభాకర్, కొట్టె శ్రీహరి, కొట్టె రాజేశం, జక్కు మొగిలి, పసుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో తాసీల్దార్‌కు ఘన సన్మానం

కాటారం, జనవరి 10, ప్రభాతవార్త
బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో బిఎస్‌పి నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ లక్కాకుల జీవాకర్ రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, బిఎస్‌పి నాయకులు బొడ్డు రాకేష్, ప్రశాంత్, సాగర్, కార్తీక్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తాసీల్దార్‌ను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు

చిట్యాల, జనవరి 10, ప్రభాతవార్త



చిట్యాల తాసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్యను ఎమ్మార్పిఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. వాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల జిల్లా రాష్ట్ర నాయకులు దొడ్డి కిష్టయ్య, పార్లపల్లి ఓదేలు, గడ్డం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

### -అభినందించిన సర్పంచ్ నరహరి పద్మ-వెంకట్ రెడ్డి

మొగుళ్లపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1న కరీంనగర్ జిల్లాలలో జరిగిన సెలక్షన్‌లో మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్ విభాగంలో శ్రావణి, జూనియర్ విభాగంలో మోట్ల గన్నారపు దివ్య, జె.సిద్దులు సెలక్షన్ అయినట్లు జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సాంభయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్యలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు సర్పంచ్ నరహరి పద్మ-వెంకట్ రెడ్డి నగదు అందజేసి అభినందించారు.

## శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప స్వాములు

మొగుళ్లపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మకర జ్యోతి దర్శనానికై మండలంలోని అయ్యప్ప స్వాముల బృందం అయ్యప్ప స్వామి దర్శనార్థం తరలి వెళ్లారు. మంగళవారం మండలకేంద్రంలోని దేవాలయంలో నిర్వహించిన పూజలో స్థానిక సర్పంచ్ మోటే ధర్మరావు పూజలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పవిత్ర కార్తీక మాసంలో అయ్యప్ప మాలను ధరించి 41రోజులు నిష్ఠతో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించడం వారిలో ఉన్న దైవభక్తికి నిదర్శనమని తెలిపారు. ఈకార్యక్రమంలో స్వాములు వేముల కిరణ్ గౌడ్, ఋషీంద్ర చారి, రఘువరన్ చారి, వేముల నిఖిల్‌లు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభకు తరలిన నాయకులు

భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మహాజన సోషలిస్టు పార్టీ, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బెంగుళూరులో నిర్వహించిన తలపెట్టిన జాతీయ మహాసభలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మంగళవారం తరలివెళ్లారు. బుధవారం బెంగుళూర్‌లో జరిగే జాతీయ మహాసభలు జరగనుండగా ముఖ్య అతిధిగా వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు కానున్నారు. ఈ జాతీయ మహాసభలకు జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, బట్టు విజయ్, గాజుల బిక్షపతి, సురేష్, చంటి, రవి, రాజు, దేవేందర్, భార్గవ్ తదితరులు తరలివెళ్లారు.

## మెరుగైన వేతన ఒప్పందం సాధించాం

కోల్‌బెల్ట్, జనవరి 10, ప్రభాతవార్త

డీపీఈ గైడ్‌లైన్స్ పక్కన పెట్టి ఐదు సంవత్సరాలకు 19 శాతం సాధించటం కార్మికుల విజయమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహరావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో, ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో నరసింహారావు మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందంపై ఈ నెల 3న కలకత్తాలో జరిగిన సమావేశంలో 19 శాతం జీతం కనీస పెరుగుదలను ఐదు సంవత్సరాల కాలపరిమితితో డిపిఈ గైడ్‌లైన్స్‌ను పక్కకు పెట్టి కార్మికులు పోరాటాలకు సన్నద్ధమైన నేపధ్యంలో జీతంలో కనీస పెరుగుదల 19 శాతం సాధించటం కార్మికుల విజయంగా సీఐటియు భావిస్తుందని అన్నారు. ఒక పక్క బొగ్గు కొరత, మరోక పక్క కార్మికులు పోరాటానికి సిద్ధం కావటంతో డిసెంబర్ 9న కోలిండియా వ్యాప్తంగా కోలిండియా, సింగరేణి వ్యాప్తంగా నిరసన




కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయటం జరిగిందని అన్నారు. అంతే కాకుండా జనవరి 7న రాంచీలో సదస్సు నిర్వహించి సమ్మెకు సన్నద్ధం చేయటానికి నాలుగు జాతీయ కార్మిక సంఘాలు సిద్ధమవుతున్న క్రమంలో ఈ చర్చలు విజయవంతం కావటానికి తోడ్పడ్డాయని అన్నారు. దేశ వ్యాప్తంగా 10 సంవత్సరాల వేతన ఒప్పందాలు జరుగుతున్న నేపద్యంలో ప్రవేటీకరణ, కాంట్రాక్టీకరణ విజృంబిస్తున్న క్రమంలో దానికి బిన్నంగా ఐదు సంవత్సరాలకు 19 శాతం కనీస పెరుగుదల సాధించటం జరిగిందని వివరించారు. బేసిక్ పెరుగుదల 48.59 శాతం ఉంటుందని, ఈ పెరుగుదలతో 30 శాతం ఆదాయపు పన్ను పేరుతో కేంద్రం ప్రభుత్వానికి జమ అవుతుందని, 8 లక్షల లోపు ఉన్న వారికి ఆర్థికంగా వెనుకబడిన వారుగా గుర్తించి పది శాతం రిజర్వేషన్ కల్పించిన నేపధ్యంలో బొగ్గు గని కార్మికులకు కూడా ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య పాల్గొన్నారు.

## ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం అని పేరుపెడితే తప్పేంటి..

### -కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్ గౌడ్

గణపురం, జనవరి 10, ప్రభాతవార్త

స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం అనే పేరు పెడితు కించపరిచినట్లు ఎలా అవుతుందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బత్తిని శివశంకర్ గౌడ్ అన్నారు. ప్రకృతి సానీయం నీరాకు ప్రభుత్వం వేదామీతం అని పేరు పెట్టడాన్ని బ్రాహ్మణ సంఘాలు వ్యతిరేఖించడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈసందర్బంగా మాట్లాడుతూ..పురణాలలో ప్రకృతి చెట్టు నుండి వచ్చే పానీయాలకు వేదపతం అని పేరు పెట్టడాన్ని తప్పేమి కాదని దేవుళ్ల పేరుతో లిక్కర్ షాపులు ఎన్నో ఉన్నాయని వాటి మీద లేని అభ్యంతరాలు నీరాపై ఎందుకని తెలిపారు. బ్రాహ్మణులు ఇప్పటికైనా ఆందోళన విరమించుకోవాలని గీత కార్మికులపై విమర్శలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈనెల 22న నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం

భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

ఈనెల 22న అన్ని సంఘాలను ఐక్యం చేస్తూ ఒక సంఘంగా ఏర్పడటానికి ఈనెల 22న భారీ బహిరంగ సభను నిర్వహించటం జరుగుతుందని ప్రోగ్రాం ఆర్గనైజర్ దుర్గం రాజేష్, కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, కన్వీనర్ సెగ్గెం సిద్దూ అన్నారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం పోస్టర్ విడుదల చేశారు. రామగుండంలో జరగబోయే ఆత్మీయ సభకు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుదారి రాయమల్లు, చల్లూరి కమలాకర్, బెడ్డల పోషయ్య, జాడీ అశోక్, గజ్జె రాజ్‌కుమార్, దుర్గం అశోక్, సెగ్గెం రామయ్య, బాలాజీ, దుర్గం రాజు, జాడీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ కోటి సంతకాల సేకరణ

భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో దళిత శక్తి ప్రోగ్రాం (డిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ గారి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో 15 మార్చి 2022 రోజున 500 రోజులు 10 వేల కిలో మీటర్లు స్వరాజ్య పాదయాత్ర లక్ష మందితో ప్రారంభించి ఈరోజు 26 జిల్లాల మీదుగా 302 రోజులు 6950 కిలో మీటర్లు భద్రాచలం పట్టణంకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘీభావంగా భూపాలపల్లి పట్టణంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ, పులియాల భాస్కర్ సంతకం చేసి జ్యోతిరావుపూలే ఫోటోలకు పూలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు రాజేష్‌బాబు, షేక్ షారుఖాన్, దెయ్యాల శంకర్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్, నాయకులు ప్రవీణ్, ఓంకార్ పాల్గొన్నారు.

## సీపీని కలసిన భూపాలపల్లి ఎస్పీ

భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి రంగనాథ్ మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

## పండగ పూట పస్తులేనా

భూపాలపల్లిరూరల్, జనవరి 10, ప్రభాతవార్త

పండగ పూట పేద ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వకుండా తెలంగాణ ప్రభుత్వం పస్తులు ఉండేలా చేస్తుందని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సుమారు 277 రేషన్ షాపులలో లక్ష మందికి పైగా ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా జిల్లా అధికారులు అడుగుఅడుగునా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.



పండగ సమయంలో పేదలు అధిక ధరలతో బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన పండగ సమయంలో రేషన్ అందటం లేదని ఆరోపించారు. రేషన్ తీసుకునే సమయంలో బయోమెట్రిక్ పనిచేయకపోవటం వలన పేదలకు సమయానికి రేషన్ అందటం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి రేషన్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అప్పం కిషన్ కోరారు. ఈ సమావేశంలో నాయకులు అర్జున్, తిరుపతి, సుధాకర్, రాజు, రెడ్డి, రమేష్, రాజు, శ్రీనివాస్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

# నిరంతర సేవల ప్రక్రియగా హరిప్రియ ఫౌండేషన్

**- ఉపాధి అవకాశాల కోసం కృషి ఏఎంసీ ఛైర్మన్- ఎంపికైన అభ్యర్థులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే**





*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలించడమే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముందున్న ప్రధాన లక్ష్యమని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. ఇల్లెందులో మంగళవారం హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం హరిప్రియ ఫౌండేషన్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందు నుంచి ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దూర ప్రాంతాలు తరలి వెళ్లి కోచింగ్లు, జాబ్ మేళా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎందుకని అందుకు భిన్నంగా ఇల్లెందులోనే యువతీ యువకులను ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఎమ్మెల్యే హరిప్రియ కృషి చేస్తున్నారని కొనియాడారు. హరిప్రియ ఫౌండేషన్ ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా పలు కోచింగ్‌లను నిర్వహించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో హరిప్రియ ఫౌండేషన్‌కి స్థానం దక్కిందన్నారు. ఎంతో మేదో శక్తితో ఆలోచించి నియోజకవర్గంలో నిరుద్యోగులుగా ఉన్న యువతకు అవకాశాలు కల్పించడం కొరకు పలు సంస్థలతో చర్చించి జాబ్‌మేళ్లా కార్యక్రమం నిర్వహించడం కొరకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ఇంతటితో ఆగకుండా ప్రతి నెలా ఏదో విధంగా ఏదో సంస్థలతో చర్చలు జరిపి జాబ్‌మేళాలు నిర్వహిస్తామని హరిసింగ్‌నాయక్ తెలిపారు. యువత కూడా ఎంతో పట్టుదలతో ఈ యొక్క జాబ్‌మేళ్లాను సద్వినియోగం పరుచుకున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జాబ్‌బేళా కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, స్టూడియో ఎన్ ఎండి, సీనియర్ జర్నలిస్టు యుగేందర్, సీఐ బానోత్ రాజు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, పీవీ కృష్ణారావు, ఎస్.రంగనాత్, సుధీర్‌తోత్లా, ఎల్.కృష్ణ, జేకే శ్రీను, సిలివేరు అనిత, కడగంచి పద్మ, గిన్నారపు రజిత, కటకం పద్మావతి, ఎంటెక్ మహేందర్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, పాలదుగు రాజశేఖర్, మహేష్‌లు పాల్గొన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఎంపికైన 30 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపటం కోసం ఎంఎస్ఎంఈ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తూనే, మరోవైపు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నర్వాహించి నిరుద్యోగ యువతకు భరోసా ఇస్తున్నామన్నారు. మంచి స్పందన రావడమే కాకుండా 30 మంది ఎంపికవ్వడం విశేషమన్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ తల్లిదండ్రులు గర్వపడే విధంగా పని చేసి నిరూపించుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ కోరారు.

# ముంపు మండలాల ఉపాధ్యాయుల జీతాల రికవరీని ఆపాలి




*టేకులపల్లి, ప్రభాతవార్త:*
ముంపు మండలాల ఉపాధ్యాయులు జీతాలు రికవరిని ఆపాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డకపోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయడంతో ఆ మండలాలల్లో పనిచేస్తున్న తెలంగాణ స్థానికత గల ఉపాధ్యాయులను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాలలో సర్దుబాటు చేసి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెల నెలా జీతాలు చెల్లించింది కానీ ఉపాధ్యాయుల యొక్క ప్రమేయం లేకుండా వారికి ఎటువంటి సమాచారం లేకుండా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి లేదా రెండు నెలల జీతాలను ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అయితే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి లేదా రెండు నెలల జీతాల కంటే ఎక్కువ నెలల జీతాలు ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేసినట్లు చెబుతూ ఉపాధ్యాయులకు ఎటువంటి సమాచారం లేకుండా సమగ్రమైన సమాచారం తెప్పించుకోకుండా డిసెంబర్ నెల జీతాలను రికవరి పేరుతో నిలుపుదల చేయడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేష ⁼ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్‌నాయక్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల జీతాలను ఆకస్మికంగా నిలుపుదల చేయడంతో ఉపాధ్యాయులు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ మానసిక క్షోభను అనుభవిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు వివిధ బ్యాంకులో తీసుకున్న రుణాల యొక్క ఈఎంఐలు కట్టడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుక్కొంటు పెనాల్టీలు కట్టవసలిన పరిస్థితి ఏర్పదని, దీనిపై జిల్లా పానాధికారి, జిల్లా విధ్యాశాఖ అధికారి దృష్టి పెట్టి ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయంపై సమగ్ర సమాచారాన్ని తెప్పించుకొని రికవరీ చేయాల్సి న డబ్బులను వాయిదా పద్దతిలో రికవరి చేయాలని లేనిచో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అద్యక్షకార్యదర్శులు బి. శ్రీనివాస్, ఎం.శారధ, జిల్లా కౌన్సి లర్ ఈ ముత్తయ్య, ఉపాధ్యాయులు బి. కస్నానాయక్, సిహెచ్ జానకి, టి. హరిలాల్, జి, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*
ఈ నెల 13,14న రంగారెడ్డి జిల్లాలోని సార్ధ కన్వెన్షన్ హాలులో జరుగు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అద్యక్షుడు భూక్య కిషోర్‌సింగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ లో జరిగిన మండల ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు సబిత ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ,మాజి ముంత్రి వర్యులు కె. శైలజ, మాజి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి హజరు అవుతారని,టీఎస్‌యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు, విద్యాభిమానులు, రిటైర్ట్ ఉపాధ్యాయులు హజరుకావాని కోరారు. ఈ మహాసభలు ప్రభుత్వ విద్యారంగం,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానమును పునరుద్దరించాలని, ప్రభుత్వ విద్యారంగమును ప్రవేటికరణ వైపు నెట్టేటివంటి ఎన్ఈపీ 2020ని రద్దు చేయాలని, పాఠశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించాలని, గత కొన్ని సంవత్స రాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ కల్పించాలని, 2023 జూలై నుండి రావల్సి న పీఆర్‌సి కమిటిని వెంటనే నియమించాలని పలు డిమాండ్లతో మహాసభలు జరుగుతాయన్నారు. పలు తీర్మానాలను మహాసభలో చర్చిండం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వాసం వరలక్ష్మి, మంగతాయి, నర్సి ంహారావు, ఉపాధ్యాక్షులు జానకి, మాలోత్ మాన్‌సింగ్, రాంజి, జ్యోతి, నాగునాయక్, వీరన్న, తిరుపతి, రాంచందర్, బాలునాయక్, లక్ష్మ, జ్యోతి, చెల్లమ్మ, ఉషాకిరణ్, కె. వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం



*మహబూబాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:*
దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో ప్రజాకర్షణ పథకాలకు రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమై ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. ఈ సమావేశంలో సొసైటీ ఛైర్మన్ నాయిని రంజిత్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, గద్దె రవి, సూదగాని మురళి, చిట్యాల జనార్ధన్, రాజు, అశోక్, యాస వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారికి కళ్యాణలక్ష్మీ చెక్కు అందజేత

*గార్ల, జనవరి10 ప్రభాతవార్త:*



ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ సూచనల మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో తహశీల్దార్ ఈ.రాము చేతుల మీదుగా లబ్దిదారి అలవాల అన్విత తల్లి అలవాల రీటకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మీ, షాధిముభారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి పెళ్ళిండ్ల అయిన ఆడపడుచు లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్దిపొందారని బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ సూచించారు. నిరుపేద మద్యతరగతి అన్ని కుటుంబాలకు కళ్యాణలక్ష్మీ, షాధిముభారక్ పథకాలు వరంగా మారాయన్నారు. అర్హులైన ప్రతిలబ్దిదారులు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో బాలాజీతండా సర్పంచ్ రత్నావత్ శంకర్, సోషల్‌మీడియా ప్రతినిధి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# జేకే ఓసీలో సేఫ్టీ మేనేజ్మెంట్‌పై అవగాహన కార్యక్రమం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో మంగళవారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆస్ట్రేలియాలో శిక్షణ పొందిన డీజీఎం (కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్) గోపారాజు అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగులకు, ఆఫ్‌లోడింగ్ సేఫ్టీ కమిటీ సభ్యులకు, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలులో అధికారులు, పర్యవేక్షకుల బాధ్యలను వివరించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో కార్పొరేట్ కంపెనీలకు ధీటుగా పోటీపడుతుందని, సింగరేణి సంస్థ కూడా నూతన యంత్రాలను ఉపయోగిస్తూ అనుకున్న ఉత్పత్తిని సాధిస్తుందని, అధికారులు, పర్యవేక్షకులు ఈ సేఫ్టీ మేనేజ్మెంట్ అమలుపరచినట్లయితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రెడ్యానాయక్

**నర్సింహులపేట, జనవరి 10, ప్రభాతవార్త**

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషితోపాటు, భారత దేశంలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకరానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి, ధర్మకర్తల మండలి చైర్మెన్ బొల్లం రమేష్ పాలకవర్గానికి చెందిన సభ్యులు తాడబోయిన వెంకన్న, భూక్య వీరు, కొడుమూరు వెంకటేశ్వర్లు, మందుల హేమలత, గంగాధర రాంమూర్తిలతోపాటు దేవాలయ అర్చకులు నందనాచార్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రం సాధించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.



ప్రపంచంలోని 57 మహా నగరాల్లో హైద్రాబాద్ అవార్డు రావడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న కృషే ఇందుకు నిదర్శనమన్నారు. గత ఏడాది వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1కోటితో వివిద అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దపాలుగా దేవాలయ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి, ఎంపిపి జాటోతు దేవేందర్, మండల రైతు కోఆర్డీనేటర్ మదుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాలుసాని దామోదర్‌రెడ్డి, జిల్లా రైతు సమితీ సభ్యులు తోట సురేష్, మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్, పట్టణశాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి బాలుడు మృతి

**దంతాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి బాలుడు మృతి చెందిన సంఘ టన మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో మంగ ళవారం చోటు చేసుకుంది. ఎస్సై కె. జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన బోడపుర్తి శ్రీనివాస్ (16) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై ఇద్దరు స్నేహితులతో కలిసి తన గ్రామంలో ఉన్న ఇద్దరు మిత్రులను కలవడానికి వెళ్లి దంతాలపల్లికి తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలోనే పెట్రోలు అయిపోగా ఇద్దరు స్నేహితులను గున్నెపల్లి వద్ద దింపి పెట్రోలు కోసం మళ్లీ వెనుకకు వెళుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి ముళ్లపొదల్లోకి దూసుకెళ్లగా తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికులు తొర్రూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిద్దాం : సిపిఐ

**బయ్యారం, జనవరి 10, ప్రభాతవార్త**

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిద్దామని సిపిఐ రాష్ట్ర సమితీ సభ్యులు, స్థానిక వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత కమ్యునిష్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నాదెళ్ళ పద్మ అధ్యక్షనత



నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాటాడుతూ....బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలను కల్పిండడంలో చిత్తశుద్ధి లేదన్నారు. విభజన చట్టంలో ఉన్న ఏ ఒక్కటికూడా నేరవేర్చలేదన్నారు. బయ్యారంలో ఉక్కు ప్యాక్టరీ నిర్మాణం ఊసేలేదన్నారు. దీనితో నిరుద్యోగులకు మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వం అర్హూలైన వారందరికి దళితబంధు, డబుల్‌బెడ్ రూం ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సీనియర్ నాయకులు పుసులూరి రంగయ్య, కళింగ రెడ్డి, గంగారబోయిన రాజు, బిచ్యా, నాగేశ్వర్‌రావు, వీరన్న, రాజు, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీలో చేరిన బీసీ సంఘం రైతు విభాగం నాయకుడు

**నడికూడ,ప్రభాతవార్త:**



తెలంగాణ బీసి రైతు విభాగం రాష్ట్ర నాయకులు వరికెల కిషన్‌రావు భహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు డా.ఆర్,ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యలంలో చేరారు.సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా అ గ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకోవడం జరిగిందన్నారు.బీఎస్పీ పార్టీ బీసీలకు 70 స్థానాలను కెటాయించి బీసీలను అసెంబ్లీకి పంపడమే లక్ష్యంగా ప్రవీణ్‌కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.అగ్రవర్ణ రాజకీయ పార్టీలో ఉన్న బీసీలందరూ బీఎస్పీ పార్టీలోకి వచ్చి బహుజన రాజ్యాధికారం కోసం పని చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**సంగెం, జనవరి 10, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని సంగెం మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ



ఇంచార్జ్ ఇనుగాల వెంక ట్రామ్‌రెడ్డి ఆదేశాల మే రకు సంగెం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వ ర్యంలోముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చొల్లేటి మా ధవరెడ్డి పాల్గొ న్నారు. ఈసందర్భంగా మాదవరెడ్డి మాట్లాడుతూ పర్కాల నియోజకవర్గ స్థాయిలోని ప్రతీ మండలంలోని నూతన కాంగ్రెస్ కమిటీలు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి నాయకత్వంలో భూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చాలన్నారు. ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న, హత్‌సే హత్ జోడ్ (చేయి చేయి కలుపుదాం ప్రజల సమస్యలకోసం పోరాడుదాం) అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవిచర్ల గ్రామ ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్, మండల నాయకులు పులి సాంబయ్య, మడత కేశవులు, పాక శ్రీనివాస్, దుడ్డి రాజు, మండల యూత్‌కాంగ్రెస్ అధ్య క్షులు ఆగపాటి రాజ్‌కుమార్, సంగెం గ్రామపార్టీ అధ్యక్షులు మెట్టుపల్లి భాస్కర్ ప్రధాన కార్యదర్శి బాషిపాక సదయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు అచ్చునాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు ఇమ్మడి రవి, ఎస్టి సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## మండల అధ్యక్ష బరిలో తీవ్రపోటీ

**నెల్లికుదురు, జనవరి 10, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష బరిలో తీవ్రపోటీ నెలకొన్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షునితోపాటు కా ర్యవర్గాన్ని ఎంపిక చేయడం కోసం జిల్లా,మండల,కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ నూత నంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుని నియామకోసం ఏర్పా టు చేసిన సమీ క్షలో మండల కమిటీ అధ్యక్షులుగా నిలపడటానికి దాదాపు 15మంది పార్టీ శ్రేణులు ముందుకు రావడంతో తీవ్ర పోటీ నెలకొందన్నారు. ఈ పోటీలో ఎస్సీ,ఎస్టీ,బిసి,ఓసి సామాజిక వర్గానికి చెందిన పలువురు నేనంటే, నేను అనే రీతిలో ఆసక్తి చూపడంతో పూర్తి స్థాయిలో సంబందిత అభ్యర్థులను డిసిసి పరిశీలించి పిసిసిచే ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. అధ్యక్షునిగా పనిచేయడానికి ఇంతమంది ముందుకురావడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,ఇట్టి దేవేందర్‌రెడ్డి, కిషన్‌రావు, శ్రీపాల్‌రెడ్డి,మౌనేందర్, బాలాజీ నాయక్, కిషన్ నాయక్, తూళ్ళ ప్రణయ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు

**నెల్లికుదురు, జనవరి 10, ప్రభాతవార్త**




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తుందని పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పిఆర్‌టియు రాష్ట్ర క్యాలేండర్‌ను సంఘం బాద్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మన్, డాక్టర్ శ్రీనివాస్, మద్ది లింగమూర్తి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, ఫణీంద్ర, మహేందర్, బ్రహ్మానందం, నగేంద్ర, సంతోష్, అశోక్, ప్రభాకర్, బాగ్యలక్ష్మి, సుధాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

**మేచరాజుపెల్లిలో...**

మండలంలోని మెచరాజుపెల్లి జడ్పిఎచ్ఎస్ పాఠశాల ఎచ్ఎం శాగంటి స్వామి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం ( అర్‌యుపిపి టిఎస్) క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో అర్‌యుపిపి టిఎస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి రమేష్, చాంద్, రాజ్‌కుమార్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సంపత్, రమేష్, సింహాద్రీ, రకీబ్, ప్రాథమిక పాఠశాల ఎచ్ఎం సంపత్‌రావు, చంద్ర శేఖర్, జీవన్ కుమార్, బాస్కర్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు నడికూడలో బీజేపి ఆద్వర్యంలో రైతు నిరసన

**నడికూడ,ప్రభాతవార్త:**

నేడు నడికూడ మండల కేంద్రంలో బీజేపి పార్టీ ఆద్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి తెలిపాం గత సంవత్సరం వడగండ్ల వానలకు నష్టపోయిన మిర్చి రైతులకు లక్ష రూపాయలు,మక్క రైతులకు యాబై వేల రూపాయలు ఏకకాలంగా రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.

# పెన్షనర్ల డిఎ బకాయిలు విడుదల చేయాలి

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు డిఎ బకాయిలు వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం గూడూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు రావుల సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయ భవనంలో నిర్వహించిన పెన్షనర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మూడు విడతల డిఎలు విశ్రాంత ఉద్యోగులకు మంజూరు కావాల్సి ఉందన్నారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇహెచ్ఎస్ పథకం విశ్రాంత ఉద్యోగులకు సక్రమంగా వర్తింపజేయాలని కోరారు. సమావేశ ప్రారంభానికి ముందు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ స్కీం రావడానికి కృషి చేసిన దివంగత ఐఎఎస్ అధికారి డిఎస్ నకరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీనియర్ సర్వీస్ పెన్షనర్, సీనియర్ ఫ్యామిలీ పెన్షనర్లను సత్కరించారు. యూనిట్ పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల విశ్రాంత ఉద్యోగులందరూ తమ లైవ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్ ద్వారా త్వరగా అందజేయాలని కోరారు. సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ అధ్యక్షుడు కొమాండ్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సాయిలు, కోశాధికారి జక్కోజు జనార్ధన్‌లతో పాటు ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు, వి.వెంకటేశ్వరచారి, తాటి ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి పొడుగు కృష్ణమూర్తి, ఎం.వరమ్మ, సిహెచ్ ఉప్పలయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# తండాల్లో గుడుంబా దాడులు

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల తండా, కొల్లాపురం శివారు గంగదేవిత ండాల్లో మంగళవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు గూడూరు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 450 లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లల్లో నిల్వ ఉంచిన 20 లీటర్ల గుడుంబా, 20 కిలోల నల్ల బెల్లం సీజ్ చేసినట్లు తెలిపారు. గుడుంబా, బెల్లం అమ్మకాలకు పాల్పడుతున్న గంగదేవితండాకు చెందిన నూనావత్ లక్ష్మణ్, భూక్య కొమ్మాలు, నూనావత్ మంగ్యలను అరెస్టు చేసి తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీతో పాటు సిబ్బంది బుచ్చయ్య, సుధాకర్, దేవేందర్



# అమరుడు పెనుక వెంకన్న సంతాప బహిరంగ సభను జయప్రదం చేయండి



కొత్తగూడ జనవరి 10 ప్రభాతవార్త

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర రిజినల్ కమిటీ సభ్యులు కామ్రేడ్ పెనుక వెంకన్న (విక్రమ్)సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐఎం ఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రాష్ట్ర రిజినల్ కమిటీ నాయకులు వుల్లన్న పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గూడూరు మండలంలోని జగన్ నాయకులగూడెం క్రాస్‌రోడ్ వద్ద పెనుక వెంకన్న స్థూపావిష్కరణ జరువబడుతుందని అనంతరం సంతాప బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సంతాప సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# యాదవ సంఘం మండల అధ్యక్షులుగా గద్ద అశోక్



కొత్తగూడ జనవరి 10 ప్రభాతవార్త

యాదవ సంఘం మండల అధ్యక్షులుగా పోగుళ్ళపల్లి గ్రామానికి చెందిన గద్ద అశోక్, ఉపాధ్యక్షులు చవ్వ ప్రభాకర్, ప్రధానకార్యదర్శి ననుబోతు లింగన్న, కార్యదర్శి మిరాల ఐలయ్య, నక్క నరేష్, కోశాధికారి బొమ్మనబోయిన కొమురెల్లి, సభ్యులు ఎషబోయిన క్రిష్ణ, బోయిన అశోక్, నాయిని రాజు, జక్కుల జంపయ్య, కుమారస్వామి, బొల్లు రవి, పెండ్లి చిరంజీవి, యడమ సుధాకర్‌లను ఎన్నుకున్నట్లు యాదవ సంఘం సీనియర్ నాయకులు తెలిపారు.

# తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా నగేష్

గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త

తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా మండలంలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన పడిగె నగేష్‌ను నియమించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సునీల్ ప్రకటించారు. ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ దిశగా ఉద్యమించేందుకు ఆదివాసీలను సంసిద్ధులను చేసే కార్యాచరణలో భాగంగా నూతన అధ్యక్షుడి నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఆదివాసీ జాతి అస్థిత్వం కోసం నిరంతర పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడి నియామకం సందర్భంగా గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ధనసరి సతీష్, పడిగె మంగయ్య, రమేష్, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, పులసం మునేష్, బుర్క పవన్ పాల్గొన్నారు.



## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభను విజయవంతం చేయాలి



కొత్తగూడ జనవరి 10ప్రభాతవార్త

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభను 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎం వీరస్వామి తెలిపారు. అనంతరం మండలం కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌తోపాటు రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎం బి వెంకట్రాం, టీఎస్‌యూటీఎఫ్ కొత్తగూడ మండల అధ్యక్షులు తుర్స శ్రీరాములు, ప్రధానకార్యదర్శి సుభాష్, గంగారం మండల అధ్యక్షులు ఎస్ సమ్మయ్య, ప్రధానకార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఈ నర్సింహారావు, ఈ నారాయణ, ఎస్ సుబ్బారావు, పి రాంచందర్, వి కిషిందర్, జె శివకృష్ణ, కె రాధిక తదితరులు ఉన్నారు.

# కరువు భత్యం వెంటనే చెల్లించాలి



కొత్తగూడ జనవరి 10 ప్రభాతవార్త

బకాయి ఉన్న కరువు భత్యం వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం వద్ద డీటీఎఫ్ క్యాలెండర్‌తో పాటు డైరీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలన్నారు. మెడికల్ బిల్లులు సకాలంలో సరైన సమయంలో సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల లక్ష్మయ్య, మండల అధ్యక్షులు చాట్ల పొట్టయ్య, ప్రధానకార్యదర్శి వాసం ప్రభాకర్, నాయకులు ఈసం సారంగపాణి, ప్రమీల, సరస్వతి, సుధాకర్, యాప బ్రహ్మయ్య, మమత, రమేష్, మదన్‌మోహన్ తదితరులు ఉన్నారు.

# రైతులు పీఎం కిసాన్ ఈ కె వైసిని వినియోగించుకోవాలి

కొత్తగూడ జనవరి 10 ప్రభాతవార్త



రైతులు పీఎం కిసాన్ ఈ కెవైసిని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి చత్రునాయక్ రైతులకు సూచించారు. కొత్తగూడ మండలంలో మైలారం గ్రామంలో రైతులు పండిస్తున్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూఆసక్తికల రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. సాగు విధానం రాయితీ వివరించారు. వరి పంటను వెదజల్లే పద్ధతిలో సాగుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జే ఉదయ్, ఏఈవో సిహెచ్ రాజు, రైతులు ఆంగోతు ముకుందా, బానోతు హరిలాల్, బాదావత్ యాంక్ పాల్గొన్నారు.

# అంధత్వ నివారణ అందరి బాధ్యత




## కలెక్టర్ గోపి

**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**

సమాజంలో ప్రజలందరు తమ కళ్లను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని మానవునికి ఉన్న అవయవాలలో కళ్లు అతి ముఖ్యమైనవని అంధత్వ నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ గోపి అన్నారు. కంటి వెలుగు రెండో విడుత కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 90 రోజుల పాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ముఖ్యంగా మూడు శాఖల వారు కష్టపడాల్సి అవసరం ఉంటుందన్నారు. మొదటిది వైద్యశాఖ, రెండోది పంచాయతీరాజ్ శాఖ, మూడవది ప్రజా ప్రతినిధులు ఈ మూడు శాఖలు సమన్వయంతో పని చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వరంగల్ జిల్లాలో 45 టీమ్‌లు ఉంటాయని ఇందులో నర్సంపేట డివిజన్‌కు 15 టీమ్‌లు కేటాయించామన్నారు. ఒక్కో టీమ్‌లో 8 మంది సభ్యులు ఉంటారని వారు ఆయా గ్రామాల్లోకి వచ్చి కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. రోజుకు 300 మంది పరీక్షలు నిర్వహిస్తారని ఈ క్రమంలో ఒక్కో టీమ్‌కు రోజుకు ఖర్చుల నిమిత్తం రూపాయలు 1000 కేటాయించామన్నారు. అదేవిధంగా టీమ్ సభ్యులు ఆయా గ్రామాల్లో ఉండేందుకు తగిన సౌకర్యాలు కేటాయించి నిధులు కేటాయించామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామీణ అధికారులు టీమ్ సభ్యులకు వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అంధత్వానికి గురైన కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తేవడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరికి కంటి పరీక్షలు చేయాలన్నారు. నర్సంపేట ప్రాంతాన్ని హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దామని 250 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఉందని 59 హెల్త్ సబ్‌సెంటర్లు మంజూరి అయ్యాయని అదేవిధంగా ఉచిత వైద్య పరీక్షల కోసం టీ-డయోగ్నిసిస్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కంటి వెలుగులో ఎవరికైనా ఆపరేషన్లు అవసరం ఉంటే నర్సంపేటలోనే ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కరోనా విపత్తు సమయంలో సొంత ఖర్చులతో ఐసోలేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం బ్లడ్ డొనేషన్ ద్వారా 7800 యూనిట్ల రక్త సేకరణ చేసినందుకు గాను రాష్ట్ర గవర్నర్ ఎమ్మెల్యేకు అవార్డు ప్రకటించగా ఆరోగ్య సిబ్బంది ఈ అవార్డును ఎమ్మెల్యేకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఉప వైద్యాధికారి ప్రకాష్, జిల్లా జేసి అశ్వినితానాజీ వాకాడే డిఆర్‌డీప పీడి సంపత్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, జడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, స్థానిక ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ రాంమూర్తి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, కమీషనర్ వెంకటస్వామి, స్థానిక ఆసుపత్రి సూపరిండెంట్ గోపాల్, పలు మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు పిహెచ్‌సి డాక్టర్లు, సొసైటి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుండి ప్రారంభం కానుండటంతో దీని కోసం ముందుగా కంటి వెలుగు సన్నాహక సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, మాట్లాడుతూ రెండు విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, వైద్యాధికారి శశికుమార్, సర్పంచ్ రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడిలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంచడానికి సమిష్టి కృషి అవసరం

## కేటికే ఓసీపీ 02 పరిశీలించిన సింగరేణి డైరెక్టర్



**భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి సామార్థ్యంను పెంచటానికి సమిష్టి కృషి అవసరమని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్, అండ్ పా) ఎస్ చంద్రశేఖర్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గనిని సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో కంపనీ నిర్దేశించిన లక్ష్యాలను చేదించటానికి తగు ప్రణాళికలను సిద్ధం చేసుకొని ఉత్పత్తిని సాధించాలన్నారు. ఇందుకు ఉద్యోగులంతా సహకరించాలని, గైర్హాజర్ శాతంను తగ్గించటానికి సహకరించాలని సూచించారు. తప్పనిసరిగా వర్కింగ్ పర్మిషన్ వంటి నియమ నిభందనలను పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ఉత్పత్తి సామార్థ్యంను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా కేటికే ఓసీపీ 03 భూసేకరణను వేగవంతం చేసి బొగ్గు ఉత్పత్తికి తోడ్పాటును అందించాలని డైరెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఎస్‌ఓటుజీఎం వెంకటయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, ఇంచార్జీ మేనేజర్ నజీర్, ప్రాజెక్టు ఇంజనీర్ యాదయ్య,సర్వేయర్ రామక్రిష్ణ, డివైజిఎం కాలేషా పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం ఎందుకు

## పంతుల్లే కూలీలైన వేళ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 10:**

మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక, మధ్యాహ్న భోజనానికి బియ్యం కూడా సరిగా లేక స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సరఫరా చేయాల్సిన కాంట్రాక్టర్లు అదికారులు రోడ్డుపైనే సరుకులు బియ్యం వదిని వెళ్లడంతో స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు కూలీలుగా తరలించుకుంటున్నారు. ఫౌరసరఫరా అధికారులు హమాలీలు ఏర్పాటు చేయాల్సింది పోయి నిర్లక్ష్యం వహించడంతో స్థానిక గ్రామప్రజలు పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జడ్పీ చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 10:**

మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా జడ్పీ చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని స్థానిక గ్రామాల ప్రజలు యువకులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ రవిందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు, ఎంపటిసి చెవుల కొంమురయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ సబిత, ఎంపిడివో సునీత, స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. హైమద్, సిహెచ్‌వో జావేద్ రమేష్, గోపాల్‌పూర్ మెడికల్ ఆఫీసర్ మారెపల్లి శోభ రాణి, తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచులు దుమ్మా:

కంటి వెలుగు కార్యక్రమానికి మండలంలోని 19గ్రామాల సర్పంచులు దుమ్మాకొట్టారు. ఒక్క సర్పంచ్ కూడా హాజరు కాకోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు సర్పంచులకు చేసిన అభివృద్ధి పనులకు ఒక్క బిల్లు విడుదల కాలేదని అందుకే సర్పంచుల ఫోరం ఆద్వర్యంలో ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను బహిష్కరించినట్లు అధికార పార్టీలో జోరుగా వినిపిస్తుంది. చాలా వరకు సర్పంచులు అప్పులు తెచ్చి పనులు చేసామని యాడాది దాటినా బిల్లులు రాకపోయేసరికి మిత్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని మండలంలో బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇలాగే ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులు దుమ్మా కొడితే పార్టీ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందని పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశం అవుతుంది.



# కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## –జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఈనెల 18నుంచి ప్రారంభం కానున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లతోపాటు అన్నిచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఎంహెచ్ఓ మహేందర్, ఆర్డీవో మధుమోహన్ కలిసి కంటి వెలుగు రెండోవిడత కార్యక్రమం ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు మండలస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరు సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. మండలస్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎమ్మార్వో ఒక బృందంగా ఉండి కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు స్థలాల ఎంపికలో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకోవాలని ఆదేశించారు. కంటివెలుగు క్యాంపులు నిర్వహించే చోట్ల కుర్చీలు, టెంట్లు, మూత్రశాలలు, తాగునీరు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నిరంతరాయంగా కరెంటు సరఫరా జరిగే విధంగా ముందు జాగ్రత్తలు చేసుకోవాలని ఆదేశించారు. కంటివెలుగు క్యాంపులు నిర్వహించు ప్రదేశాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యసిబ్బంది సాధ్యమైనంత వరకు రాత్రిపూట స్థానికంగా బసచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు కంటివెలుగు కార్యక్రమం ఏఏ రోజు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను ముందుగానే ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియచేసేలా ప్రచారం నిర్వహించాలని అలాగే ప్రతీ మండలంలో రోజుకు రెండు ప్రదేశాలలో క్యాంపులు నిర్వహించాలని, క్యాంపు ఏర్పాట్లన్నీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. కంటివెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మండలస్థాయిలో సర్పంచ్‌లు స్థానిక ప్రజాప్రతినిధులను సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించడంతోపాటు కంటివెలుగు నిర్వహించే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆయా కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అనుబంధ శాఖలు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మల్టీపర్పస్ సూపర్‌వైజర్లతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోజుకు నిర్దేశించిన దానికి తగ్గకుండా కంటిపరీక్షలు నిర్వహించాలని కంటివెలుగు కార్యక్రమాన్ని ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్‌పై ఇబ్బందులు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. కంటివెలుగు క్యాంపు ఏర్పాటు ప్రారంభానికి ముందు సంబంధిత ప్రదేశం ఫోటోలను వాట్సప్ ద్వారా పంపాలని తెలిపారు. ఇందుకోసం ఒక వాట్సప్‌గ్రూప్ క్రియేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల్లో క్యాంపులు నిర్వహించే ప్రదేశాలలో నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఎస్ఈని ఆదేశించారు. కంటిపరీక్షలు చేయించుకునే ప్రజలు తమవెంట ఆధార్‌కార్డును తీసుకుని రావాలని ప్రజలకు కలెక్టర్ తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, డీఈవోరాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

